జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 30 మార్చి 2026 | సంపుటి: 19 | సంచిక: 20 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , చైత్ర మాసము , , తిథి: ద్వాదశి - 07:11:53 వరకు నక్షత్రంమాఘ - 14:48:17 వరకు కరణంబాలవ - 07:11:53 వరకు, కౌలవ - 19:02:10 వరకు పక్షంశుక్ల యోగంశూల - 16:50:06 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కేరళలోనూ మార్పు తప్పదు

**కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలిసి ప్రభుత్వ నిధులను దోచేశాయి**

**కేరళ పాలక్కాడ్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ**

కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలిసి ప్రభుత్వ నిధులను దోచేశాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి

మిగతా1 2లో..

## హైదరాబాద్‌లో యుద్ధ వ్యతిరేక ర్యాలీ

అమెరికా మరియు ఇజ్రాయిల్ కలిసి ఇరాన్‌పై కొనసాగిస్తున్న యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ, ఈ యుద్ధం వలన భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలపై కలిగే ప్రభావాలను ప్రజలకు తెలియజేయడానికి "యుద్ధ వ్యతిరేక ర్యాలీ"ను హైదరాబాద్‌లో నిర్వహించారు. యుద్ధ వ్యతిరేక

మిగతా 2లో..

# కేసీఆర్‌పై చర్యలేవి?

- కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగించాం
- పారదర్శకత కోసమే సీబీఐకి అప్పగింత
- కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చర్యలేవి?
- పారిపోవడం బీజేపీ సభ్యులకు అలవాటు
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- వాడీవేడిగా సాగుతున్న అసెంబ్లీ సమావేశాలు



తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీ, బీఆర్ఎస్ సభ్యులు లక్ష్యంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. సభలో కేవలం సూచనలు ఇచ్చి పారిపోవడం బీజేపీ సభ్యులకు అలవాటుగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణను ఇప్పటికే సిబిఐకి అప్పగించామని గుర్తు చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం నడిచింది. బీజేపీ చేసిన విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభలో సూచనలు ఇచ్చి పారిపోవడం బీజేపీ సభ్యులకు అలవాటుగా మారిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై 48 గంటల్లోగా విచారణ చేస్తారని సీబీఐకి అప్పగిస్తే ఇంకా చర్యలు లేవన్నారు.

మిగతా 2లో..

## ధరణిని అడ్డు పెట్టుకుని భూ దందా

- వందల ఎకరాలు భూ బదలాయింపు
- పరిశ్రమ యజమానులను బెదిరించారు
- భూ దందాలు సభ ద్వారా బయట పెడతాం
- ఆ భూముల ఒక్కొక్కటిగా చిట్టా విప్పుదాం
- హౌస్ కమిటీ హరీష్ రావు సిద్ధంగా ఉన్నారా?
- అసెంబ్లీలో సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణలో ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ముఖ్యంగా రాఘవ కన్ స్ట్రక్షన్స్ స్కామ్ పై తెలంగాణ రాజకీయాలు హీటెక్కాయి. ఇప్పటికే దీనిపై సీబీఐ విచారణకు ఆదేశించినట్లు సీఎం రేవంత్ తెలిపారు. అదే విధంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. హరీష్ రావు తమ్ముడి భూ దందాలు ఒక్కొక్కటి బైటపడుతున్నాయన్నారు. హరీష్ నువ్వు నీ తమ్ముడు మహేశ్వర్ రావు సుద్దపూసలు అయితే బాలానగర్ భూముల మీద విచారణ చేద్దామా?.. అంటూ సవాల్ విసిరారు. నువ్వు మంత్రిగా ఉన్నప్పుడు ధరణిని అడ్డు పెట్టుకుని నీ తమ్ముడు మహేశ్వర్ రావు, మామ హనుమంత్ రావు, బావమరిది సుమన్ రావు కలిసి ధరణి అడ్డుపెట్టుకొని భూములు

మిగతా 2లో..



## అమెరికాకు భారీ ఎదురుదెబ్బ

**సౌదీలోని అమెరికా ఎయిర్ బేస్‌పై ఇరాన్ భీకర దాడి..**

- దాడిలో కీలక నిఘా విమానం ధ్వంసం !
- అమెరికా ఆపరేషన్లకు తీవ్ర ఆటంకం కలిగిగే చాన్స్
- దాడిలో 12 మంది అమెరికా సైనికులు గాయలు
- గల్ఫ్ దేశాలపై విస్తరిస్తున్న ఇరాన్ క్షిపణి దాడులు
- కువైట్ ఎయిర్ పోర్టుపై దాడి.. విమానాలు ధ్వంసం
- ఇంకా కొలిక్కిరాని హర్మూజ్ వద్ద పరిస్థితులు

సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్ లక్ష్యంగా ఇరాన్ చేసిన క్షిపణి, డ్రోన్ దాడుల్లో అమెరికాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. పశ్చిమాసియాలో అమెరికా వైమానిక దళాలకు అత్యంత కీలకమైన 'ఈ-3 సెంట్రీ' నిఘా విమానం ఈ దాడుల్లో తీవ్రంగా ధ్వంసమైందని టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ పేర్కొంది. శత్రువుల కదలికలను ముందే పసిగట్టి, గగనతల దాడులను సమన్వయం చేయడంలో ఈ విమానం పాత్ర అత్యంత కీలకం. యుద్ధ వాతావరణాన్ని రియల్ టైమ్‌లో పర్యవేక్షించే ఈ అత్యాధునిక ఎయిర్‌బోర్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ విమానం ధ్వంసం కావడం

మిగతా 12లో..

## పశ్చిమాసియాకు భారీగా చేరుకున్న అమెరికా సైన్యం..

- 50,000 మంది అమెరికా సైనికులు సిద్ధం
- ఏ క్షణంలోనైనా ఇరాన్‌లో గ్రౌండ్ ఆపరేషన్ ?
- త్వరలోనే అమెరికా- ఇరాన్ మధ్య ప్రత్యక్ష చర్చలు

ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం నెల రోజులు పూర్తి చేసుకున్న సమయంలో అమెరికా మధ్యప్రాచ్యంలో తన సైనిక ఉనికిని మరింత పెంచింది. అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకారం, వార్ షిప్ ఖూూ ట్రిపోలిలో ఉన్న దాదాపు 3,500 మంది మెరైన్‌లు, నావికులు ఈ ప్రాంతానికి చేరుకున్నారు. అమెరికా ఇరాన్‌లో సైనిక చర్యకు దిగుతుందా ? గగనతలం నుంచే కాకుండా భూతల దాడులు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటుంది అనేది స్పష్టమవుతోంది. కొత్తగా బలగాలను రప్పించడంతో ఇప్పుడు పశ్చిమాసియాలో దాదాపు 50,000 మంది అమెరికా సైనికులు ఉన్నారు. ఇంతకుముందు కూడా అమెరికా ఈ ప్రాంతంలో

మిగతా 12లో..

## అట్టుడుకుతున్న అగ్రరాజ్యం..!!

### ట్రంప్ పాలనకు వ్యతిరేకంగా నిరసన రోడ్లపైకి లక్షలాది మంది ప్రజలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన జ్వాలలు మిన్నంటుతున్నాయి. నో కింగ్స్ అనే శక్తివంతమైన నినాదంతో ఈ శనివారం అమెరికాలోని మొత్తం 50 రాష్ట్రాల్లో సుమారు 3,300 కంటే ఎక్కువ ఈవెంట్లు ప్లాన్ చేశారు. ఇది అమెరికా దేశీయ రాజకీయ చరిత్రలోనే అతిపెద్ద నిరసన దినంగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. ఉద్యమానికి పునాది.. ఆ ఇద్దరి మరణం : ఈ నిరసనలకు ప్రధాన కేంద్రం మిన్నియాపాలిస్. జనవరిలో ఫెడరల్ అధికారులు జరిపిన కాల్పుల్లో రెనీ గుడ్, అలెక్స్ ప్రెట్టి అనే ఇద్దరు అమెరికన్ పౌరులు ప్రాణాలు కోల్పోవడం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది.

మిగతా 12లో..




# సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా?

- హౌస్ కమిటీ కాదు. సీబీసీఐడీ కాదు..
- సీఎం తమ్ముడు, బావమరిదిపై అవినీతి ఆరోపణలు
- అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిద్దాం
- హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు నేను సిద్ధం
- తప్పు జరిగిందని సీఎం, మంత్రి ఒప్పుకున్నారు
- సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్



సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు. అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా? అని ప్రశ్నించారు. తన బావమరిది, తమ్ముడిపై సీఎం ఆరోపణలు చేశారన్న ఆయన సీఎం తమ్ముడు, బావమరిదిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని గుర్తు చేశారు. తన బావమరిది, తమ్ముడిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధమని ప్రకటించారు. సీఎం తమ్ముడు, బావమరిదిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధమా? అని అడిగారు. హౌస్ కమిటీ కాదు, సీబీసీఐడీ కాదు, నేరుగా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిద్దామని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ అన్నారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు తాను సిద్ధమని, సీఎం సిద్ధమా? అని

మిగతా 12లో..

## కౌశిక్ రెడ్డి వివాదంపై ఎథిక్స్ కమిటీకి సిఫారసు..

- రెండు రోజుల పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సస్పెండ్..
- తెలంగాణ అసెంబ్లీలో రచ్చ.. సభలో గందరగోళం
- సస్పెన్షన్ కోసం తీర్మానం ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్‌బాబు
- ఆమోదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు పార్టీల మధ్య మరింత హీట్ ను పెంచుతున్నాయి. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు ఒకరిపై మరోకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... గత పాలనలో కొంతమంది ధరణినీ అడ్డు పెట్టుకొని వేల ఎకరాలు దోచుకున్నారని మాట్లాడారు. అదే విధంగా.. ఒక మాజీ హరీష్ రావు తమ్ముడు మామ బాలానగర్ భూముల అక్రమంగా కొల్లగొట్టారని అన్నారు. దీనిపై హౌస్ కమిటీ వేయాలని అన్నారు. దీంతో సభలో ఉన్న బీఆర్ఎస్ నేతలు గట్టిగా

మిగతా 2లో..

## చట్టంగా మారిన పేరెంట్స్ బాధ్యత..

**తల్లిదండ్రుల సంరక్షణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం**

**ప్రజా ప్రతినిధులకు సైతం బిల్లు వర్తింపు**

తెలంగాణ శాసనసభ ఆదివారం ఒక చారిత్రక బిల్లుకు ఆమోదం తెలిపింది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణను విస్మరించే పిల్లల విషయంలో రూపొందించిన 'తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత' బిల్లుకు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులతో పాటు ప్రజా ప్రతినిధులకు సైతం చట్టం వర్తిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వ్యాఖ్యానించారు. తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత బిల్లుపై చర్చ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావోద్వేగంగా మాట్లాడారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారని, వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి ఎన్నో త్యాగాలు చేస్తారని గుర్తుచేశారు. అయితే,

మిగతా 2లో..

# సంపాదకీయం

## ప్రపంచం నెత్తిన చమురు సంక్షోభం !

చమురు ధరలు దారుణంగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా భారత్ సహా అనేక దేశాలు ఇంధన సమస్యలు ఎదుర్కోబోతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు పెంచేశారు. సిలిండర్‌పై 80 రూపాయాలు పెరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం గృహవినయోగ సిలిండర్లనే సరఫరా చేయాలని నిర్ణయించారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షలు విధించారు. కేవలం గృహావసరాలకే సరఫరా చేయాలని దేశాలు ఇచ్చారు. ఇకపోతే విదేశాల్లో సైతం కార్ల ఇంధన ధరలు పెరిగాయి. అమెరికాలోనూ గ్యాస్ ధరలతో అక్కడి వారు గగ్గోలు పెడుతున్నారు. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతున్నది. పది రోజులుగా వరుస దాడులు జరుగుతున్నాయి. ఇది ఇంకెంత కాలం సాగుతుందో చెప్పలేం. మర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా చమురు నౌకలు కదిలే పరిస్థితి లేదు. అందుకే యుద్ధంతో భారత్ చమురు దిగుమతులకు ముప్పు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నది. యూరప్‌లో చమురు ధరలు బ్యారెల్‌కు 20 డాలర్లు పెరిగి 80 డాలర్లకు చేరింది. హోర్మోజ్ జలసంధి కూడా మూతపడితే 100 డాలర్లకు కూడా చేరే ప్రమాదం పొంచి ఉన్నదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సూయిజ్ కాలువ, ఎర్ర సముద్రం నౌకాయానా నికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. దీంతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడుతున్నది. ఈ మార్గాల్లో భారత్ రోజుకు 26 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంటుంది. ఒకవేళ బ్యారెల్‌కు 10 డాలర్ల చొప్పున పెరిగితే, మొత్తం 15 బిలియన్ డాలర్ల అధిక వ్యయం అవుతుంది. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ఒపెక్ ఉత్పత్తిని పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఉన్నది. అంతేకాకుండా గల్ఫ్ దేశాలకు ఆర్థిక నష్టాలు, అమెరికా ప్రతిష్ఠకు విఘాతం కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణంతో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌తోపాటు పశ్చిమాసియాలోని ఆర్థిక వ్యవస్థలు, ప్రజల రోజువారీ జీవితాలను సంక్షోభం లోకి నెట్టేలా కనిపిస్తున్నది. ట్రంప్ మూర్ఖపు నిర్ణయం కారణంగా ప్రపంచం మొత్తం ఆర్థిక చక్రబంధంలో ఇరుక్కోవాలసి వస్తోంది. చమురు సరఫరా మార్గాల్లో అంతరాయల వల్ల వాటి ధరలు విపరీతంగా పెరిగి, దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది. చమురు ధరలు పెరగడంతో వాల్‌స్ట్రీట్ 800 పాయింట్లు పడిపోయింది. పెట్రోల్, ఆహారం సహా అన్నింటి ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చమురు కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ ప్రజలకు ఇబ్బందులు తప్పవు. అమెరికాకు దేశీయంగా చమురు ఉత్పత్తి ఎక్కువగా ఉండటం కొంత ఉపశమనం కావొచ్చు. కానీ ఇరాన్ బలాన్ని పట్టించుకోకపోతే ఇది ఇరాక్ యుద్ధంలా పెద్ద తప్పుగా మారే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. ఈ యుద్ధంలో అణ్వాయుధాల వినియోగం జరిగినా, రష్యా, చైనా ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగినా అత్యంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. ఈ యుద్ధం వల్ల జపాన్ వంటి ఆసియా దేశాలు అమెరికాపై నమ్మకం కోల్పోయి డాలర్‌కు దూరమయ్యే ప్రమాదం కూడా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అమెరికా- ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు ఇరాన్ చేస్తున్న ప్రతిదాడుల కారణంగానే ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇరాన్ తలొగ్గేది లేదని, లొంగిపోయేది లేదని తేల్చి చెప్పింది. ఇరాన్‌ను ధ్వంసం చేసే వరకు ట్రంప్ నిద్రపోయేలా కనిపించడం లేదు. ఇప్పటికే టర్కీ నుంచి దుబాయి వరకు అమెరికాకు చెందిన సైనిక స్థావరాలు, పోర్టులు, చమురు శుద్ధి కేంద్రాలు, విమానాశ్రయాలు ఇలా 27 ప్రాంతాలపై ఇరాను విరుచుకుపడింది. ఇవన్నీ కూడా తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్ల ద్వారానే జరిపినట్టు తెలిసింది. రవాణా మార్గాలపై ఈ దాడులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దుబాయి, సౌదీ అరేబియా కూడా తీవ్రమైన కష్టాల్లో కూరుకుపోయాయి. ఇరాన్ వినియోగిస్తున్న ఆధునిక ఆయుధాలను దుబాయి, సౌదీ అరేబియా బలహీనమైన రక్షణ వ్యవస్థలు దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి. పెద్ద కంపెనీలు కార్యకలాపాలు నిలిపివేశాయి. దుబాయిలోని 50 లక్షల మంది భారతీయులపైనా ప్రభావం పడుతున్నది. ప్రస్తుత యుద్ధం కారణంగా బ్రిటన్, ఫ్రాన్స్ కాలంలో రూపొందిం చిన పాత సరిహద్దులు కూడా మారిపోయే అవకాశం ఉన్నది. సంక్షోభంగా కారణంగా గల్ఫ్ రాజ్యాల్లో నిరుద్యోగం పెరిగితే ప్రజల్లో అసంతృప్తి వెల్లువెత్తుతుంది. అమెరికా సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని ఇరాక్‌లో డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల పట్ల టర్కీ సంతోషం గానే ఉన్నదని కొందరు భావిస్తున్నారు. యుద్ధ వాతావరణంలో యూరప్ మాటలకే పరిమితమైందని విమర్శలు ఎదుర్కొంటున్నది. భారత్ చౌకైన రష్యా చమురుపై ఆధారపడుతున్నది. చైనా తన వాణిజ్య మార్గాలను, నౌకాశ్రయాలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నది. దాడుల కారణంగా ఇరాన్ ప్రజలు తమ అత్యున్నత నాయకుడిని కోల్పోయారు. ఇరాన్ సైనిక కేంద్రాలపై అమెరికా 1,700 దాడులు చేసింది. ఇరాన్ వ్యూహాత్మకంగా ప్రతిస్పందిస్తున్నది. పర్షియన్ నాగరికతకు చెందిన దీర్ఘ చరిత్ర కారణంగా ప్రజలు ఐక్యంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఆ దేశంలో పెద్దగా కల్లోలం కనిపించడంలేదు. రష్యా, చైనా మద్దతుతో యుద్ధం నిలువగలిగితే ప్రపంచానికి అది విజయం అవుతుంది.

## చట్టంగా మారిన పేరెంట్స్ బాధ్యత..

మొదటిపేజీ తరువాయి..



దురదృష్టవశాత్తూ నేటి సమాజంలో చాలామంది పిల్లలు తాము స్థిరపడ్డాక కన్నవారిని పట్టించుకోకుండా గాలికొదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు అండగా నిలవాల్సిన బాధ్యతను గుర్తు చేయడానికే ఈ చట్టాన్ని తీసుకువచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. 'ఈ చట్టం ప్రకారం, ప్రభుత్వ లేదా ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు ఉంటాయి. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు వారి పోషణ కోసం ఉద్యోగి జీతం నుండి రూ.10 వేలు మొత్తాన్ని ప్రతినెలా నేరుగా తల్లిదండ్రుల ఖాతాకే మళ్లించే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం వృద్ధుల కోసం 2007లో తీసుకొచ్చిన చట్టం ప్రకారం పది వేలకు మించి తల్లిదండ్రులకు ఇచ్చే అవకాశం లేదు. కన్నవారిని అనాథలుగా వదిలేసే సంస్కృతికి అడ్డుకట్ట వేయడం, వృద్ధులకు సామాజిక భద్రత కల్పించడమే ఈ బిల్లు ప్రధాన లక్ష్యం. ఆత్మీయత, తల్లిదండ్రుల పోషణ అంశంపై చట్టం తీసుకురావాల్సిన పరిస్థితి వచ్చింది. తమ కోసం జీవితాంతం కష్టపడిన తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ చూడని వాళ్లు సమాజంలో బతకడానికి కూడా అనర్హులు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడి, ఉపాన్యాసాలు ఇచ్చి తల్లిదండ్రుల సంరక్షణ చూసుకోని ప్రజా ప్రతినిధులకు సైతం ఈ చట్టం వర్తిస్తుందని' సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# కేసీఆర్‌పై చర్యలేవి?

మొదటిపేజీ తరువాయి..

ఇన్నినెలలవుతున్నా విచారణ ఇంకా ముందుకుపోలేదన్నారు. వెంకటరమణా రెడ్డి సలహాలు ఇచ్చే ముందు కేంద్రం చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. ఓ కంపెనీని బెదిరించి భూములను లాక్కున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కిషన్‌రెడ్డికి చెప్పి కాళేశ్వరం అక్రమాలపై విచారణ జరిపించలేరా అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి చెప్పే ధైర్యం వెంకటరమణారెడ్డికి లేదా అని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.సీఎం



పారదర్శకత కోసమే తాము ఈ కేసును సీబీఐకి అప్పగించామని ఆయన చెప్పారు. ఇక్కడ చర్యలు తీసుకునేట్లు చూసిన తర్వాతనే వెంకట రమణారెడ్డి సలహా ఇవ్వాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పారదర్శకత కోసమే తాము కేసును సీబీఐకి అప్పగించామన్నారు. కేంద్రం చర్యలు తీసుకునేలా వెంకటరమణారెడ్డి సభలో సలహా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని చేసిన భూ దోపిడీ అక్రమాలపై హౌస్ కమిటీ వేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. హరీశ్‌రావు బంధువులు వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి స్పందించారు. సభలో సూచన ఇచ్చిపారిపోయే గుణం బీజేపీ సభ్యులకు లేదని స్పష్టం చేశారు. 12 ఏళ్ల మైనింగ్ అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం హౌస్‌కమిటీ వేస్తారని భావిస్తున్నానని వెంకటరమణారెడ్డి తెలిపారు. కమిటీ వేయకపోవడం వల్లే బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేస్తున్నారన్నారు. దానివల్ల సభ ఇలాగే జరగుతుందని మీరు(అధికార పార్టీ) బిల్లులు పాస్ చేసుకుంటారని వివరించారు.

## ధరణిని అడ్డు పెట్టుకుని భూ దందా

మొదటిపేజీ తరువాయి..

కొత్త కొట్టేయలేదా అంటూ ఏకిపారేశారు. మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ లో ప్రైవేటు పరిశ్రమ యజమానులను బెదిరించి హరీష్ రావు తమ్ముడు మహేశ్ రావు ధరణి ద్వారా వందల ఎకరాలు భూ బదలాయింపు చేసుకున్నారని సంచలన వ్యాఖ్యలుచేశారు. హరీష్ రావు నీకు దమ్ముంటే ఒప్పుకో దీనిపై హౌస్ కమిటీ వేద్దామన్నారు. హరీష్ రావు నిజాయితీపరుడని కేటీఆర్, వెంకటరమణా రెడ్డి నమ్మితే హౌస్ కమిటీ వేయడానికి ఒప్పుకోవాలన్నారు. ఆ భూముల చిట్టా విప్పుదాం మీ భూ దందాలు సభ ద్వారా బయట పెడతామని ముఖ్య మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు.

మరోవైపు.. కేటీఆర్ , హరీష్ రావు, సంతోష్ రావులు సీబీఐ విచారణ అనగనే ముగ్గురి మధ్య ఫైటింగ్ జరిగిందని అన్నారు. హరీష్ రావు, కేటీఆర్ ల సిట్యువేషన్ కుడితో పడ్డ ఎలుకల మారిందన్నారు. గతంలో కాళేశ్వరం అక్రమాల్లో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా లు తెలంగాణకు వచ్చి పలు మార్లు దీనిపై సీబీఐ విచారణకు ఆదేశాంచాలన్నారు. ఇక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీబీఐ విచారణకు ఆదేశిస్తే 48 గంటల్లో కాళేశ్వరం అక్రమార్కులను, కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో పెడతామన్నారని గుర్తు చేశారు. కానీ ఇన్ని నెలలు గడుస్తున్న కూడా ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తీవ్రస్థాయిలో సీఎం రేవంత్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య లోపాయ కార ఒప్పందం ఉందన్నారు. అందుకే పార్లమెంట్, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో సీట్లు పంచుకున్నాయని రేవంత్ రెడ్డి తీవ్రమైన ఆరోపణలు గుప్పించారు.

## మహిళలకు నెలకు రూ.2 వేలు

### టీవీ, ఫ్రిజ్ కొనుక్కునేందుకు మరో రూ. 8వేలు! తమిళనాడు ప్రజలకు డీఎంకే వరాల జల్లు

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తమిళనాడు ప్రజలకు అధికార డీఎంకే పార్టీ వరాల జల్లు కురిపించింది. తమిళనాడులో మళ్లీ అధికారంలోకి వస్తే మహిళలకు అందుతున్న నెలవారీ గౌరవ వేతనాన్ని వెయ్యి రూపాయల నుంచి 2 వేల రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చింది. ఈ మేరకు పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను సీఎం స్టాలిన్ విడుదల చేశారు. మహిళలు, రైతులు,



విద్యార్థులే లక్ష్యంగా పలు పథకాలను ప్రకటించిన స్టాలిన్, ఇల్లత్తరసి పథకం కింద ప్రతి గృహిణికి 8 వేల రూపాయల విలువైన కూపన్లను అందజేస్తామని స్టాలిన్ తెలిపారు. ఈ కూపన్లను ఉపయోగించి మహిళలు తమకు టీవీ, మిక్సీ, గ్రైండర్ వంటి వస్తువులను కొనుగోలు చేయవచ్చని వెల్లడించారు. అదే కూపన్లతో పాత వస్తువులను మార్చుకోవచ్చని స్టాలిన్ స్పష్టం చేశారుపాఠశాలల్లో అమలవుతున్న ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని 8వ తరగతి వరకు విస్తరిస్తామని ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. ఉచిత విద్యుత్ పథకం కింద రైతులకు ఎలాంటి మీటర్లు లేని ఆధునిక పంపుసెట్లను పంపిణీ చేస్తామని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల కొత్త ఇళ్లను నిర్మించి పేదవాళ్లకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థినులకు ఇచ్చే నెలవారీ ప్రోత్సాహకాన్ని వెయ్యి రూపాయల నుంచి 15 వందల రూపాయలకు పెంచుతామని తెలిపారు.ముఖ్యమంత్రి ఆరోగ్య బీమా పథకం కింద వార్షిక ఆదాయ పరిమితిని 5 లక్షలకు పెంచి వైద్య బీమా మొత్తాన్ని 10 లక్షల రూపాయలకు పెంచుతామని స్టాలిన్ వెల్లడించారు. వరి మద్దతు ధర క్వింటాలుకు 3 వేల 500 రూపాయలు, చెరకు మద్దతు ధర టన్నుకు 4 వేల 500 రూపాయలకు పెంచుతామని స్టాలిన్ స్పష్టం చేశారు. వృద్ధులకు ఇచ్చే నెలవారి పింఛను 2 వేల రూపాయలకు పెంచుతామని స్టాలిన్ స్పష్టం చేశారు. సాధారణంగా డీఎంకే మేనిఫెస్టో అంటే తమిళనాడు రాజకీయాల్లో ఒక 'హీరో' లాంటిదని, కానీ ఈసారి మేనిఫెస్టో మాత్రం 'సూపర్ స్టార్' అని స్టాలిన్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను, ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ఈ మేనిఫెస్టోను రూపొందించినట్లు వెల్లడించారు.5 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణతో పాటు రూ.1,500 స్టైఫండ్ ఇస్తామని ప్రకటించారు. రూ.18లక్షల కోట్ల పెట్టుబడులు, 50 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇంకా విద్యార్థులకు 35 లక్షల ఉచిత ల్యాప్‌టాప్‌లు అందించనున్నట్లు వివరించారు.

## కౌశిక్ రెడ్డి వివాదంపై ఎథిక్స్ కమిటీకి సిఫారసు..

మొదటిపేజీ తరువాయి..

కేకలు వేశారు. దీనిపై కడియం శ్రీహరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది ఎమ్మెల్యేలమని మర్చిపోయి, సిగ్గులేకుండా . ప్రవర్తిస్తున్న తీరు చాలా దారుణమన్నారు. గట్టిగా అరుస్తున్నారని ఇది సభ సంప్రదాయం కాదన్నారు. కడియం మాట్లాడుతుండగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గన్ తో కాల్చేస్తానన్నట్లు చేతితో సైగలు బెదిరింపులకు దిగారు. దీనిపై కాంగ్రెస్ నేతలు సీరియస్ అయ్యారు. వెంటనే పాడి కౌశిక్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి కూడా సీరియస్ అయ్యారు. పాడి కౌశిక్ రెడ్డి వార్నింగ్ ను ఖండించారు. దీన్ని బీఆర్ఎస్ సమర్థిస్తుందా చెప్పాలన్నారు. మరోవైపు పాడికౌశిక్ రెడ్డిని కడియంకు వార్నింగ్ ఇవ్వడంను పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మండిపడ్డారు. అసెంబ్లీ సాక్షిగా.. కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామెల్ రెచ్చిపోయారు. ఏహ్.. చెప్తా విను.. కత్తుల కోలాటం చేస్తామంటూ ఆవేశంతో ఊగిపోయారు. మరోవైపు కౌశిక్ రెడ్డి... మనిషి పెరిగిండు.. కానీ బుద్ధి పెరగలేదని, సభలో చప్పట్లు కొట్టొద్దు.. చప్పట్లు కొట్టేది ఉంటే కోఠీకి పోయి చప్పట్లు కొట్టుకోండని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చురకలు పెట్టారు. మొత్తంగా పాడి కౌశిక్ రెడ్డి వివాదంపై అసెంబ్లీ తీర్మానించి ఎథిక్స్ కమిటికి సిఫారసు చేసింది. ఇక గత బీఆర్ఎస్ పాలనలో అసెంబ్లీలో హెడ్ ఫోన్స్ విసిరి దాడి చేశారని ఆరోపణలపై కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ కుమార్ సభ్యత్వం స్పీకర్ రద్దు చేశారు.ఆ తర్వాత, హైకోర్టు వరకు వెళ్లి మరీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ కుమార్ లు సభ్యత్వంను నిలుపుకున్నారు. ఇక పాడి కౌశిక్ రెడ్డి అంశంలో సైతం ఆయన్ను బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ గట్టిగా డిమాండ్ చేస్తుంది. అదే విధంగా రాఘవ కన్స్ట్రక్షన్స్ వివాదంపై కూడా బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య ఆరోపణలు పీక్స్ కు చేరాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతల వెల్ లోకి దూసుకుని వెళ్లడానికి ప్రయత్నించారు. అసెంబ్లీలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ సభలో గందరగోళంగా ప్రవర్తించినందుకు, సభను అవమానపర్చేలా ప్రవర్తించినందుకు రెండు రోజుల పాటు 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు. దీంతో ప్రశ్నించినందుకు తమను స్పీకర్ సస్పెండ్ చేయడంను బీఆర్ఎస్ తప్పుపట్టింది. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని, జగదీశ్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, గంగుల కమలాకర్, మాధవరం కృష్ణారావు, లక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు, పద్మారావు, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మర్రి రాజశేఖరరెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, విజయుడు, కె.పి.వివేకానంద్, అనిల్‌జాదవ్, కోవ లక్ష్మిలపై సస్పెన్షన్ వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.ప్రజాజీవితంలో నుంచి వచ్చిన కడియం శ్రీహరి కేసీఆర్‌కు సరిసమానమైన ప్రజాప్రతినిధి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కడియం శ్రీహరి నిజాయితీ, నిబద్ధతను ఈ దేశంలోనే ఎవరూ ప్రశ్నించలేరని తెలిపారు. ఆయన పట్ల కౌశిక్‌రెడ్డి ప్రవర్తనను కేటీఆర్, హరీశ్‌రావు సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. ఈ విధానాన్ని ఇక్కడే నిలువరించాలని అభిప్రాయపడ్డారు. కౌశిక్‌రెడ్డి ప్రవర్తనను ఇప్పుడు సభ క్షమిస్తే భవిష్యత్‌లో సభలో కత్తిపోట్లు, కుస్తీలపోటి జరగాల్సిన పరిస్థితి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులు చర్చలో పాల్గొని సహకరిస్తే వారిని సభలో కొనసాగించండి లేదంటే, సభ వ్యవహారాలు నిర్వహించుకునేందుకు వీలుగా వారిని సభ నుంచి రెండురోజులు సస్పెండ్ చేయండి అని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పాలనలో దొరలకే పాలన పగ్గాలు కట్టబెట్టారన్న సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు దళిత వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని మండిపడ్డారు. దళితుడు ఆర్థిక మంత్రి, ఉపముఖ్యమంత్రిగా ఉండవద్దని వారి ఆలోచన ఉందన్న ఆయన రాజ్యాలు ఏలడం వారి హక్కు అంట చేపలు, గొర్రెలు పెంచడం మా హక్కు అనే విధంగా వారు ప్రవర్తిస్తున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపులపై నినాదాలు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో యుద్ధ వ్యతిరేక ర్యాలీ

మొదటిపేజీ తరువాయి..

కమిటీ ఆధ్వర్యంలో చార్మినార్ నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వరకు జరిగిన ఈ ర్యాలీలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, వివిధ రాజకీయ పార్టీలు మరియు పౌర సమాజ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.జే.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ప్రపంచ శాంతిని భంగం చేస్తున్న ఈ అన్యాయ యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. యుద్ధాల వల్ల సాధారణ ప్రజలే తీవ్రంగా నష్టపోతారని, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలపై దాని ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. భారతదేశ ప్రజలపై పెరుగుతున్న ధరల భారం, ఇంధన సమస్యలు వంటి అంశాలకు ఈ యుద్ధం కారణమవుతుందని పేర్కొన్నారు. ర్యాలీ ముగింపులో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సభ నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో యుద్ధానికి వ్యతిరేకంగా తీర్మానం చేయాలని ఆ సభలో యుద్ధ వ్యతిరేక కమిటీ తీర్మానించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, సీపీఐ, సిపిఎం, తెలంగాణ జన సమితి, సీపీఐ – న్యూడెమోక్రసీ, మాస్ లైన్, ఆమ్ ఆద్మీ పార్టీ, ఎం.బి.టి మరియు ప్రజా సంఘాలు, పౌర హక్కుల సంఘం, టి.పి.జాక్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం, జమాతే ఇస్లాం, దిశా, విరసం తదితర ప్రజా పౌర సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యుద్ధ వ్యతిరేక భావజాలాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని నాయకులు తెలిపారు.

## కేరళలోనూ మార్పు తప్పదు

మొదటిపేజీ తరువాయి..

వచ్చాక అవినీతిపరులు దోచుకున్న డబ్బును తిరిగి వసూల్ చేసి కేరళ అభివృద్ధికి ఖర్చుచేస్తుందని తెలిపారు. ఈసారి రాష్ట్రంలో ఎన్‌డీఏ అధికారం చేపట్టబోతోందని జోస్యం చెప్పారు. కేరళ పాలక్కాడ్ జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మోదీ, కేరళ దశాబ్దాలుగా స్వార్థ రాజకీయాల మధ్య నలిగిపోతోందని వివరించారు.కమ్యూనిస్టులు, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు 'బీ- టీమ్' ఆరోపణలు చేసుకుంటూ, కేరళలో బీజేపీయే అసలైన పోటీదారు అని అంగీకరిస్తున్నాయని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. దశాబ్దాలుగా కుంభకోణాల మధ్య ఎల్‌డీఎఫ్, యుడీఎఫ్ అధికారాన్ని మార్చుకుంటూ వచ్చాయని, అయినా ఒకరిపై ఒకరు ఎన్నడూ చర్యలు తీసుకోలేదని మోదీ ఆరోపించారు. ప్రతీ రంగంలో ప్రజల కోసం ఖర్చు చేయాల్సిన డబ్బును కమ్యూనిస్టు ప్రభుత్వం దోపిడి చేసిందన్నారు. కేరళ ప్రజలు అధికార మార్పు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో భిన్నమైన వాతావరణం ఉందని, మార్పు సందేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బీజేపీ కార్యకర్తల అవిశ్రాంత కృషితో ఎన్‌డీయే ప్రభుత్వం కొలువుతీరుతుందని జోస్యం చెప్పారు. కేరళను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా బీజేపీ తీర్చిదిద్దుతుందని, మోదీ హామీల గ్యారెంటీలతో రాష్ట్రం ముందుకు సాగుతుందని ప్రధాని పేర్కొన్నారు."కాంగ్రెస్, వామపక్షాలు ఎక్కడ అధికారంలోకి వచ్చినా అంతా నాశనం చేస్తాయనే ట్రాక్ రికార్డ్ ఉంది. బంగాల్,



త్రిపురను కమ్యూనిస్టులు ఎలా నాశనం చేశారో దేశం మొత్తానికి తెలుసు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఏం చేసిందో అందరూ చూశారు. అవే దుర్మార్గపు పథకాలతో కేరళను కూడా నాశనం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల చెల్లింపులో జాప్యం జరుగుతోంది. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ల బకాయిల విషయంలో కేరళలో పెద్ద వివాదం చెలరేగింది. వీటన్నిటింపైనా వామపక్షాలపై దాడి చేస్తుంది కాంగ్రెస్. కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట కూడా పరిస్థితి దారుణంగానే ఉంది. పొరుగున ఉన్న కర్ణాటకనే చూడండి. అక్కడ కూడా చాలా అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. హిమాచల్ ప్రదేశ్ కూడా ఆర్థిక సంక్షోభంలో ఉంది. ఇదే కాంగ్రెస్ పాలన మోడల్." అని ప్రధాని మోదీ ఆరోపించారు.

## లక్ష్మీపూర్ గ్రామంలో రూ.4 లక్షల సీసీ రోడ్డు పనులకు ఘన శంకుస్థాపన



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 29 ప్రజాజ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని లక్ష్మీపూర్ గ్రామపంచాయతీలో మౌలిక వసతుల అభివృద్ధి దిశగా మరో ముందడుగు పడింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) కింద రూ.4 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఈరోజు శంకుస్థాపన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిన్ను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ అజయ్ కుమార్, మాజీ సింగిల్ విండో చైర్మన్ జే. పెంటు, మాజీ సర్పంచ్ తుకారం పాల్గొని పనులను ప్రారంభించారు. గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగవుతాయని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా సీసీ రోడ్డు నిర్మాణంతో వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు తగ్గి, రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని వారు సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పటేల్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 55వ డివిజన్లో భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

**– పాల్గొన్న మంచిర్యాల డీసీసీ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ**





**మంచిర్యాల, 29, మార్చి ప్రజా జ్యోతి :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్‌లోని హనుమాన్ ఆలయంలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణంను శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొని భక్తిమయ వాతావరణాన్ని సృష్టించారు. భక్తులు ఉత్సాహభరితంగా హనుమాన్ చాలీసా పారాయణం చేసి, ఆలయంలో పవిత్రత మరియు భక్తి గీతాలతో కార్యక్రమాన్ని సజీవంగా మార్చారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల కలసికట్టును, సామూహిక భక్తిని ప్రతిబింబించిన ఘన సంఘటనగా నిలిచింది.

## చిన్నపిల్లలకు మంచి విద్య, సంస్కృతి, మర్యాదలను నేర్పించాలి

**– మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ**
**– 42వ డివిజన్లో లిటిల్ సంస్కార్ స్కూల్ ప్రారంభం**







**మంచిర్యాల, 29, మార్చి ప్రజాజ్యోతి :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్‌లో లిటిల్ సంస్కార్ స్కూల్‌ను ఘనంగా ఆదివారం ప్రారంభించారు. మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు, ఒక్కిరాల సురేఖ ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, "చిన్నపిల్లలకు మంచి విద్య, సాంస్కృతిక విలువలు, మర్యాదలను నేర్పించడం మన ప్రధాన లక్ష్యం. చిన్న వయసులోనే సాంప్రదాయాలను, మంచి మార్పును పిల్లలలో నింపడం అత్యంత ముఖ్యమని నేను భావిస్తున్నానని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో విద్యా, సాంస్కృతిక కార్యకలాపాలు, ఆటలు ఇతర ఉత్సాహభరిత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల శ్రద్ధను ఆకర్షిస్తూ, పిల్లలలో భవిష్యత్తులో మంచి సామాజిక, సాంస్కృతిక విలువలను నింపే మార్గాన్ని ఏర్పరచింది.

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు వైద్య భీమా కార్డుల గడువు పొడిగించాలని విజ్ఞప్తి




**మంచిర్యాల, 29, మార్చి (ప్రజా జ్యోతి) :** సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సి.పి.ఆర్.ఎం.ఎస్. వైద్య భీమా స్కీంలో చేరే అవకాశాన్ని మరొకసారి ఇవ్వాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆలవంధార్ వేణుమాధవ్, మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రాళ్ల బండి రాజన్న విజ్ఞప్తి చేశారు. పదవి విరమించిన ఉద్యోగులు 2018 ఏప్రిల్ నుంచి సి పి ఆర్ ఎం ఎస్ - ఎన్ ఈ స్కీం ద్వారా వైద్య సౌకర్యాన్ని పొందుతున్నారు. కానీ 2016--2018 మధ్య పదవి విరమించిన రిటైర్డ్ ఉద్యోగులు, గ్రామాల్లో స్థిర నివాసం, నిరక్షరాస్యత, మరియు స్కీం గురించి అవగాహన లేకపోవడం కారణంగా, అవకాశాన్ని కోల్పోయారన్నారు. గడువు తేదీ కారణంగా, కేవలం పెన్షన్ మీద ఆధారపడే ఉద్యోగులు సొమ్ము చెల్లించలే కపోతున్నారు. అలాగే దశాబ్దాల క్రితం మరణించిన ఉద్యోగుల జీవిత భాగస్వాములు ఈ మెడికల్ కార్డు పొందలేకపోయారని తెలిపారు. "మానవతా దృక్పథంతో మరోసారి ఈ స్కీం లో చేరే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నామన్నారు. వయోభారం పెరుగు తున్నందున, అనేక రిటైర్డ్ ఉద్యోగులు ఇప్పుడు వైద్య అవసరాలకు ఎదుర్కోవాల్సి వస్తోంది. గడువు కారణంగా వారు ఈ అవకాశాన్ని కోల్పోకూడదన్నారు. సీనియర్ రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబాలు, మరియు వైద్య అవసరాలు ఉన్న ఉద్యోగులు మరోసారి ఈ స్కీంలో చేరే అవకాశాన్ని ఇవ్వాలని స్పష్టంగా విజ్ఞప్తి చేశారు.

# సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు...

- కేంద్రం జోక్యంతో ముదిరిన వివాదం
- పదవీకాలం ముగిసినా అనిశ్చితి... తగ్గుతున్న ఓటర్లు కొత్త ఆందోళన

ప్రత్యేక కథనం

**మంచిర్యాల, మార్చి 28 (ప్రజా జ్యోతి) :** సింగరేణి కార్మిక రాజకీయాలు ప్రస్తుతం అత్యంత కీలక దశలోకి ప్రవేశించాయి. ఒకవైపు గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలపై కేంద్ర కార్మిక శాఖ జోక్యం పెరుగుతుండగా, మరోవైపు యూనియన్ల మధ్య విభేదాలు, పదవీకాల వివాదం, తగ్గుతున్న కార్మికుల సంఖ్య---ఖశ్రీశ్రీ కలిసి పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మార్చుతున్నాయి. ఎన్నికలు వెంటనే జరుగుతాయా..? లేక వివాదాల మధ్య మరింత ఆలస్యం అవుతాయా..? అన్నది కార్మిక వర్గాల్లో ఉత్కంఠను రేకెత్తిస్తోంది.

**కేంద్ర జోక్యం... ఎన్నికలపై వేడి పెంపు :**
సింగరేణి ట్రేడ్ యూనియన్ ఎన్నికలపై పలు కార్మిక సంఘాలు ఫిర్యాదులు చేయడంతో కేంద్ర కార్మిక ఉ ఉపాధి మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. హైదరాబాద్‌లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయం సింగరేణి యాజమాన్యానికి లేఖ రాసి, ఎన్నికల ప్రక్రియపై 10 రోజుల్లోపు సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఈ పరిణామం ఎన్నికల నిర్వహణపై కేంద్రం సీరియస్‌గా ఉన్నట్టు స్పష్టం చేస్తోంది.

**1998 నుంచి కొనసాగుతున్న ఎన్నికల పరంపర :**
సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు 1998 సెప్టెంబర్‌లో తొలిసారిగా నిర్వహించబడ్డాయి. ఆ ఎన్నికల్లో 1,08,212 మంది కార్మికులు ఓటు హక్కు వినియోగించారు.
అనంతరం 2001 ఫిబ్రవరిలో 1,03,904 మంది, 2003 మేలో 93,470 మంది ఓటేశారు. 2007 మేలో ఈ సంఖ్య 75,376కు పడిపోగా, 2012 జూన్‌లో 63,827, 2017 అక్టోబర్‌లో 52,217 మందికి తగ్గింది. తాజాగా 2023 డిసెంబర్ 27న జరిగిన ఏడోసారి ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య గణనీయంగా తగ్గి సుమారు 39,600 మందికి చేరుకుంది. ఎన్నికల పరంపర నిరంతరంగా కొనసాగుతున్నప్పటికీ, ఓటర్ల సంఖ్యలో ఈ క్షీణత సంస్థలో ఉద్యోగాల తగ్గుదలకు స్పష్టమైన సూచికగా మారింది.
2023 తర్వాత... పదవీకాల వివాదం కేంద్రంగా 2023 డిసెంబర్ ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గుర్తింపు సంఘంగా, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ప్రాతినిధ్య సంఘంగా గెలిచాయి. నియమాల ప్రకారం వీటి పదవీకాలం రెండేళ్లే కాగా, 2025 డిసెంబర్‌తో గడువు ముగిసినట్లే.
అయితే గుర్తింపు పత్రాలు ఆలస్యంగా జారీ కావడంతో తమ పదవీకాలం ఇంకా కొనసాగుతోందని ఈ సంఘాలు వాదిస్తున్నాయి. దీంతో అసలు పదవీకాలం రెండేళ్లా..? లేక నాలుగేళ్లా..? అన్న అంశం వివాదాస్పదంగా మారి ఎన్నికల నిర్వహణకు ప్రధాన అడ్డంకిగా మారింది.

**యూనియన్ల ఒత్తిడి... నిరసనలు ఉధృతి :** టీబీజీకేఎస్, హెచ్ఎంఎస్, బీఎంఎస్, సీఐటీయూ, టీఎన్‌టీయూసీ తదితర కార్మిక సంఘాలు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయి.
ప్రాంతీయ కార్మిక కమిషనర్‌ను కలిసి ఫిర్యాదులు చేయడంతో పాటు, యాజమాన్య చర్చల్లో తమకూ అవకాశం కల్పించాలని కోరుతున్నాయి. ప్రత్యేకంగా బీఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) సింగరేణి వ్యాప్తంగా గనులు, విభాగాల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, ధర్నాలు నిర్వహిస్తూ ఎన్నికల డిమాండ్‌ను ఉధృతం చేసింది.

**కోర్టు దిశగా అడుగులా..?** రాజకీయ కోణం కూడా
ప్రస్తుతం గుర్తింపు సంఘంగా కొనసాగుతున్న ఏఐటీయూసీ మాత్రం ఎన్నికలు వెంటనే అవసరం లేదని భావిస్తోంది. ఒకవేళ యాజమాన్యం ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తే, న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ వ్యవహారం కోర్టు ముంగిటికి వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి.
ఇదిలా ఉండగా, గతంలో ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్న కల్వకుంట్ల కవిత ప్రస్తుతం హెచ్ఎంఎస్‌తో అనుబంధంగా ఉన్నప్పటికీ, ఈ అంశంపై ఆమె మౌనం పాటించడం కూడా చర్చనీయాంశమైంది.

**ప్రభుత్వం నిర్ణయం కీలకం... ముందున్న దారి ఏంటి?**
ఎన్నికల నిర్వహణపై తుది నిర్ణయం సింగరేణి యాజమాన్యం తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరి అత్యంత కీలకంగా మారింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఈ అంశంపై ఎలా స్పందిస్తుందో అన్నది ఆసక్తికరంగా మారింది.
మొత్తానికి... తగ్గుతున్న కార్మికులు, పెరుగుతున్న వివాదాలు
ఒకవైపు కార్మికుల సంఖ్య క్రమంగా తగ్గిపోతుండటం, మరోవైపు యూనియన్ల మధ్య విభేదాలు, కేంద్ర జోక్యం, పదవీకాల వివాదం---ఖశ్రీశ్రీ కలిసి సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను అత్యంత సంక్లిష్ట అంశంగా మార్చాయి. ఎన్నికలు వెంటనే జరుగుతాయా..? కోర్టు అడ్డుకుంటుందా..? లేక మరింత ఆలస్యం అవుతాయా..? అన్న ప్రశ్నలకు సమాధానాలు రానున్న రోజుల్లో వెలుగులోకి రానున్నాయి. కార్మిక వర్గాలు మాత్రం ఈ పరిణామాలను తీవ్ర ఆసక్తితో గమనిస్తున్నాయి.







### రామగుండం కమిషనరేట్ పరిధిలో
# జాతీయ మెగా లోక్ అదాలత్

- మొత్తం 8,120 కేసులకు పరిష్కారం
- 84 సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు నగదు అందజేత
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**మంచిర్యాల, 29 మార్చి (ప్రజా జ్యోతి) :** రామగుండం కమిషనరేట్ పరిధిలో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మొత్తం 8 వేల 120 కేసులు పరిష్కరించబడ్డాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదు చేసిన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న (కాంపౌండబుల్) కేసులు కూడా పరిష్కారం పొందాయి.
వీటిలో: ఐపీసీ కేసులు -- 674, ఎస్ఎల్ ఎల్ కేసులు -- 17, ఇ-పెట్టి కేసులు -- 2,537, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 4,892 ఈ విధంగా మొత్తం 8,120 కేసులు సత్వర పరిష్కారం పొందాయని తెలిపారు. సైబర్ నేరాల పరిష్కారంలో రామగుండం కమిషనరేట్ పరిధిలో 75 కేసుల్లో బాధితులకు తిరిగి చెల్లించిన మొత్తం .33 లక్షల 10 వేల 325/, సీసీపీఎస్ పోలీస్ స్టేషన్, రామగుండంలో 9 కేసుల్లో బాధితులకు తిరిగి చెల్లించిన మొత్తం 27 లక్షల 90 వేల 301, మొత్తం 84 సైబర్ నేరాలకు బాధితులకు తిరిగి చెల్లించిన మొత్తం రూ.61 లక్షల,626 అని సిపి తెలిపారు ఈ లోక్ అదాలత్ ద్వారా పెట్టి కేసులు, ట్రాఫిక్, ఎక్సైజ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి స్వల్ప చట్టపరమైన కేసులు వేగంగా పరిష్కరించ బడ్డాయని, దీనివల్ల ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అయ్యిందని తెలిపారు. గత 15 రోజులుగా రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు, కోర్టు సిబ్బంది, కేసుల పక్షాలను ప్రత్యక్షంగా సంప్రదించడం ద్వారా లక్ష్యానికి మించి కేసులు పరిష్కరించబడ్డాయని కమిషనర్ అన్నారు. కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సిబ్బంది కృషిని ప్రశంసిస్తూ, త్వరలో సిబ్బందికి మరియు ప్రతిరోజూ మానిటరింగ్ చేసిన అధికారులకు రివార్డులు అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా, రెండు జోన్ల ప్రధాన న్యాయమూర్తులు మరియు జిల్లా న్యాయ సేవా సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### అసెంబ్లీలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరుపట్ల హెచ్చరించిన
# ఆదివాసి పోరు బిడ్డ ఖానాపూర్ ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్

- దళిత, గిరిజన ప్రజా ప్రతినిధులను అవమానిస్తే సహించం
- అనుభవశాలి కడియం శ్రీహరి పై కౌశిక్ అనుచిత ప్రవర్తన
- తోటి కొత్త శాసనసభ్యుడిగా సిగ్గు పడుతున్న, అహంకారాన్ని ప్రజలు పక్క అనగదొక్కుతారు బొజ్జు పటేల్ హితవు



**ఖానాపూర్ మార్చి 29 (ప్రజా జ్యోతి) :** గత కొన్ని రోజులుగా తెలంగాణ హైదరాబాద్‌లోని రాజధానిలో అసెంబ్లీ సమావేశాలు వాడి వేడిగా జరుగు తున్నది విధితమే అయితే అసెంబ్లీ చర్చలో భాగంగా సీనియర్ శాసనసభ్యుడు కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉండగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీరుకు, ఆదివాసి పోరు బిడ్డ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తీవ్రంగా అసెంబ్లీ సాక్షిగా హెచ్చరించారు దళిత, గిరిజన ప్రజా ప్రతినిధులను అవమానిస్తే సహించేది లేదని తామంతా ఉద్యమాల నుంచే వచ్చిన వాళ్ళమని తాటాకు చప్పుళ్ళతో బయపెడితే, బయపడమని ఉద్వేగంగా అన్నారు శాసనసభలో అనుభవజ్ఞులకు పెద్దలకు కనీసం వయసు తారతమ్య భేదం అన్న చూడకుండా ప్రవర్తించిన కౌశిక్ తీరును తోటి నూతన శాసనసభ్యుడిగా సిగ్గుపడుతున్నానని సభ మాట్లాడాలంటే వినయం విధేయత సంస్కారం అవసరమని సభా సాక్షిగా హితవు పలికారు అసెంబ్లీలో ఉన్నది అనుభవకులైన మహిళల ఎమ్మెల్యేలు మంత్రులు మాజీ మంత్రులు పార్టీల కతితంగా తల్లులతో సమానమని సాటి శాసనసభ్యులు మంత్రులు మాజీ మంత్రులు అనుభవజ్ఞను గౌరవిస్తామని ఇలా చిల్లర మల్లారగా అసెంబ్లీలో మాట్లాడే సంస్కృతి మాకు లేదని స్పష్టం చేశారు. తుపాకీ ధోరణిలా తోటి శాసన సభ్యులపై ప్రవర్తించిన కౌశిక్ కు తెలియదేమో సీతక్క తుపాకి పట్టి ఉద్యమాలు చేసే నేడు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేస్తున్న సంస్కృతి మాదని అన్నారు పదేండ్లు బిఆర్ఎస్ చేసిన అక్రమాల పైన మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీబీసీఐడీ ద్వారా చర్యలు తీసుకోవడంతో పాటు , మా ప్రభుత్వం మిమ్మల్ని తొక్కడం ఖాయం అని హెచ్చరించారు. మళ్ళీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అక్రమార్కుల అంతు చూస్తుంది అంటూ ఆదివాసి పోరు బిడ్డ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అసెంబ్లీ లో సంచలన వ్యాఖ్యలతో స్పందించారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అహంకారంతో కన్ను మిన్ను కానకుండా ప్రవర్తిస్తే ప్రజలు యధా స్థానానికి చేరవేస్తారని తెలుసుకోవాలని ఎమ్మెల్యే బొజ్జో పటేల్ హితవు పలికారు.

## బాలికలను అపహరించి అత్యాచార యత్నం కేసులో2 నిందితుల అరెస్టు

**– బాలికలపై నేరాప్రవృత్తి సహించేది లేదు**
**– జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, హెచ్చరిక**

**ఖానాపూర్ మార్చి 29 (ప్రజా జ్యోతి) :** అబం శుభం తెలియని బాలికలపై దుర అలవాట్లకు లోనై ఆకతాయిలు మత్తులో నేరాలకు పాల్పడితే సహించేది లేదని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల హెచ్చరించారు. నిర్మల్ జిల్లా కేంద్ర పట్టణంలోని సోఫినగర్ ప్రాంతంలోఇటీవల ఇద్దరు బాలికలను అపహరించి, అత్యాచార యత్నం కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులు అబ్బాస్ ఖాన్, షేక్ కలీమ్ లను నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం జరిగిన కేసు వివరాల ప్రకారం, ఇద్దరు బాలికలను అపహరించి వారిపై అత్యాచార యత్నం చేయడానికి ప్రయత్నించినట్లు నిర్ధారణ కావడంతో, నిందితులపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేయడమే కాకుండా, బాధిత బాలిక ఎస్సీ వర్గానికి చెందినది కావడంతో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కూడా కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాలికలను అపహరించి అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలికలపై నేరాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రకటనలు స్పష్టం చేశారు.

## ముని పెల్లి గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**లక్ష్మణ చాంద, మార్చి 29 (ప్రజాజ్యోతి) :** మండలం లోని మునిపెల్లి గ్రామంలో 10 లక్షల ఎన్ఆర్ఈ డిజియస్ నిధులతో సిసి రోడ్డు పనులను స్తానిక సర్పంచ్ మేడిపెల్లి సునీత గంగాధర్ ఆదివారం రోజున ప్రారంభించారు. త్వరలో ఈ పనులను పూర్తి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూతికాడి రంజిత్ రెడ్డి,మాజి సర్పంచ్ కమల్ కోట వెంకట్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటి డైరెక్టర్ గురాల లింగారెడ్డి,నాయకులు కమల్ కోట్ లింగా రెడ్డి, షేర్ రాజా రెడ్డి, నూతి కాడి రాజా రెడ్డి, చిన్నారుట్ల రాజు, అబ్బడి నర్సా రెడ్డి, సాహుస్సేన్, కుమ్మరి నారాయణ, గొల్ల నారాయణ, గుండ్ల సతీష్,సాకలి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్‌ని కలిసిన నూతన బార్

**– అసోసియేషన్ అధ్యక్షులు మట్టేరీ రాజశేఖర్ తదితరులు**



**ఖానాపూర్ మార్చి 29 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా ఎన్నికైనమట్టేరీ రాజశేఖర్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ని శనివారం సాయంత్రం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా తదితర న్యాయవాదులతో కలిసి కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు అసోసియేషన్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు అంతరం ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు సత్కరించగా నూతన అధ్యక్షుడు రాజశేఖర్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డిసిసి ఉపాధ్యక్షులు న్యాయవాది రాజురా సత్యం, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ ఆసిఫ్ అలీ, న్యాయవాదులు బక్క శెట్టి కిషోర్, బాశెట్టి శివ, షబ్బీర్ పాష, వెంకట్ మహేంద్ర తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

## బాసరలో మహదేవ్ కాటి వేడుకలు

**– పురవీధుల్లో మహదేవ్ కాటి సంబరాలు**
**– బాసర మహిళలు హారతులతో స్వాగతం పలికిన మహదేవ్ కాటిని**



**బాసర మార్చ్ 29 (ప్రజాజ్యోతి) :** బాసర మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్ చిట్టెపు సంఘం ఆధ్వర్యంలో మహదేవ్ కాటి కన్నుల పండుగగా నిర్వహించారు ముందుగా బాసరలోని పవిత్ర గోదావరిలో మహదేవ్ కాటికి జలాభిషేకాలు చేసి మహా హారతి ఇచ్చారు.
బాసర పురవీ ధుల్లో ఊరేగింపుగా మహదేవ్ కాటిని ఎత్తుకొని ఊరేగిం పుగా జంగమప్ప నాగేష్ ఇంటి వద్ద ప్రతిష్ట చేశారు ఈ కార్యక్రమంలో బాసర గ్రామస్తులు వీరశైవ లింగాయత్ చిట్టెపు సంఘం వారు గ్రామస్తులు కలిసి ఊరేగింపుగా బుర్ర గణేష్ హనుమాన్ దగ్గర ఉంచుతారు ఈ కార్యక్రమంలో నాగేష్ అప్ప పీరన్ రావు ముఖిడి శంకర్ రాజు దేశాయ్ విజ్జు దేశాయ్ బండారి ఆనంద్ చిట్టెపు రామారావు బాబు రావు నర్సింగ్ రావు సతీష్ హనుమాన్లు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల దాహార్తిని తీరుస్తున్న సర్పంచ్

**– ట్యాంకర్లతో నీటి సరఫరా**



**నేరడిగొండ మార్చి 29 ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని తేజపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో ప్రజలు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ సింగారి వసుంధర నవీన్ తక్షణమే స్పందించారు. గ్రామస్తులకు నీటి కష్టాలు కలగకూడదనే ఉద్దేశంతో, పంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీటిని సరఫరా చేసేలా చర్యలు చేపట్టారు. మిషన్ భగీరథ పనులు పూర్తయ్యే వరకు లేదా సరఫరా పునరుద్ధరించబడే వరకు గ్రామంలో ఎక్కడా నీటి ఎద్దడి రాకుండా చూస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ హామీ ఇచ్చారు.

# ఉజ్జెల్లి గ్రామంలో హైమాస్ట్ లైట్ ని ప్రారంభించిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 29 (ప్రజా జ్యోతి): మఖ్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ మండలం ఉజ్జెల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి గుడి దగ్గర బీజేపీ నాయకులు, కార్యకర్తల



కోరికమేరకు స్వంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉజ్జెల్లి గ్రామానికి ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు మంజూరు అవుతాయని తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి సంగంబండ బలరాం రెడ్డి, మాగనూర్ మండల అధ్యక్షులు శ్రీ జయానంద్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబెర్ శ్రీ వాకిటి మల్లేష్, జిల్లా కార్యదర్శి కనకరాజు, టిఏసి మెంబెర్ పసుల నీరజ్,నర్వ మండల బీజేపీ అధ్యక్షుడు అజిత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీ విజయ్ రామ్, పెగడబండ నర్సిమ్మ రెడ్డి ఉజ్జెల్లి గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనపర్తి మున్సిపాలిటీలో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

- పట్టణాభివృద్ధికి పన్నులు తప్పనిసరి: మున్సిపల్ అధికారులు

వనపర్తి ప్రతినిధి, మార్చి 29 (ప్రజాజ్యోతి): వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూళ్లపై అధికారులు ప్రత్యేక




దృష్టి సారించారు. రెండేళ్లకు పైగా ఆస్తి పన్ను బకాయిలు ఉన్న గృహ యజమానులు ఈ నెల 31వ తేదీలోపు తప్పనిసరిగా చెల్లించాలని సూచించారు. గడువులోగా పన్నులు చెల్లించని పక్షంలో నల్లా (నీటి) కనెక్షన్లు నిలిపివేయబడతాయని అధికారులు హెచ్చరించారు. నివాస గృహ యజమానులతో పాటు వ్యాపార సముదాయాల యజమానులు కూడా పన్నుల చెల్లింపులో సహకరించాలని కోరారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పన్నుల చెల్లింపు అత్యవసర మని పేర్కొన్నారు. ఆస్తి పన్ను, నల్లా బిల్లులు చెల్లించని గృహాలకు నీటి కనెక్షన్లు తొలగించబడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు, మేనేజర్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు, నల్లా బిల్లుల సిబ్బంది పాల్గొన్నారు.

# మల్దకల్‌లో"ఉల్లాస్ అమ్మకు అక్షరమాల"కార్యక్రమం విజయవంతం

మల్దకల్ మార్చి 29(ప్రజా జ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 'ఉల్లాస్ అమ్మకు అక్షరమాల'కార్యక్రమం నిర్వహించారు.ఈ



కార్యక్రమానికి పెద్దపల్లి సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ, మహిళలు వయస్సుతో సంబంధం లేకుండా విద్యను అభ్యసించాల న్నారు.ప్రతి మహిళా అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు.డి ఆర్ డి ఏ,సెర్ప్,మెప్మా, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామాల్లో పరీక్షలు నిర్వహించగా, అభ్యాసకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో, సీసీ,వీఓఏ,ఉపస ర్పంచ్,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో భారీగా కేసుల పరిష్కారం

సైబర్ బాధితులకు రూ.42.97 లక్షలు రికవరీ : జిల్లా పోలీసుల


మహబూబ్‌నగర్, మార్చి 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసుల పరిష్కారంలో విశేష ఫలితాలు సాధించబ డ్డాయని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టుల పరిధిలో ఉన్న మొత్తం 3,416 కేసులు పరిష్కరించబడినట్లు



వెల్లడించారు. అందులో ఐపీసీ కేసులు 524, డీడీ కేసులు 794, ఈ-పెట్టి కేసులు 1,979, సైబర్ క్రైమ్ కేసులు 119 ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కేసుల పరిష్కారంతో బాధితులకు తక్షణ న్యాయం అందడమే కాకుండా, కోర్టులపై ఉన్న భారం కూడా తగ్గినట్లు తెలిపారు. ప్రత్యేకంగా సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు రూ.42,97,445 నగదును తిరిగి అందజేయడం విశేషమని ఎస్పీ పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా వివాదాలను స్నేహపూర్వకంగా, వేగంగా పరిష్కరించుకోవడం వల్ల ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రజలు మరింతగా వినియోగించుకోవాలని సూచిస్తూ, ఈ విజయవంతమైన కార్యక్రమానికి సహకరించిన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖలందరికీ అభినందనలు తెలిపారు.

# ఘనంగా 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 29( ప్రజా జ్యోతి)
నారాయణ పేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రము లోని ఎన్టీఆర్ చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తదుపరి తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29న స్థాపించి కేవలం 9 నెలల లోనే అధికారంలోకి తీసుకువచ్చిన నాయకుడు అన్న ఎన్టీఆర్ గారు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారం లోకి వచ్చిన తర్వాత పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు పరచి తెలంగాణకు రెండవ స్వాతంత్రం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అదేవిధంగా రెండు రూపాయల కిలో బియ్యం జనతా వస్త్రాలు రైతులకు విద్యుత్తు 50 రూపాయలకే అందించిన ఘనత అన్న ఎన్టీఆర్ గారిది ప్రతి పేదవానికి కూడు గూడు గుడ్డ అందినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని ఆరోజు ఎన్టీఆర్ గారు చెప్పారు అదేవిధంగా తాలూకాలను రద్దుచేసి మాండలిక వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల దగ్గరకు పాలను తీసుకువచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ తెలంగాణ ఏర్పడిన తర్వాత కొన్ని రాజకీయ పార్టీలు తెలంగాణలో తెలుగుదేశం ఉండొద్దని కంకణం కట్టుకొని తెలుగుదేశం పార్టీ గెలుపొందిన శాసనసభ్యు లను వారి పార్టీలోకి తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు ఆ పార్టీ పరిస్థితి చాలా ఘోరంగా తయారైంది వారికి శిక్ష వారికి వారే వేసుకున్నట్లు అయిపోయింది ఎవరైనా తెలుగుదేశం పార్టీని ఉండకూడదు అంటే వారే లేకుండా పోతారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు తెలుగుదేశం పార్టీ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహాయుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ గారు తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగువారి కీర్తి ప్రతిష్టలు యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ గారు ఆయన చూపించిన మార్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వాటిని ముందు తీసుకు వెళుతున్నారు అటువంటి పార్టీలు మేము ఉండడం మాకు ఎంతో గర్వకారణం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం తెలుగు వారు ఎక్కడున్నా ముందు వరసలో ఉండాలని కోరుకునే



ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని తెలియజేస్తున్నాను రాములు యాదవ్ టిడిపి మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షుడు మండల పార్టీ అధ్యక్షుడు మొగులప్ప లింగరెడ్డిపల్లి సర్పంచ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్ వీరన్న గౌడ్ బుగ్గప్ప కనకప్ప మైబుసాబ్ హనుమంతు రాజప్ప తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో దళితులపై కొనసాగుతున్న దాడులు

పట్టించుకోని అధికారులు
దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 29 (ప్రజా జ్యోతి)
ఈ మధ్యకాలంలో నారాయణపేట జిల్లాలో దళితులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఈ దాడులపై అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని కనపరుస్తూ సరైన చర్యలు తీసుకోకపోవడం ద్వారా జిల్లాలోని దళితులు తీవ్ర ఆందోళన గురవుతున్నారని దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేసింది.

ఈనెల 25వ తేదీన నారాయణపేట పట్టణంలో మోతే ఎర్ర కాశప్ప బుడగ జంగం పై కన్నా శివకుమార్ అతని అల్లుడు రవికుమార్లు కర్రలతో దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేశారు. తీవ్ర రక్తస్రావమైన కాశప్పను ఆసుపత్రుల్లో చేర్పించారు. చావు బ్రతుకుల మధ్య ఉన్న కాశప్ప ఈరోజు వరకు కూడా ఐసియులో చికిత్స పొందుతున్నాడు . ఈ విషయంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు నిందితులెవరిని ఇప్పటివ రకు అరెస్టు చేసి రిమాండ్ కు పంపలేదు.

అమ్మిరెడ్డి పల్లెలో ఈనెల 27వ తేదీన రాముల వారి కళ్యాణం సందర్భంగా దళిత దంపతులు లక్ష్మీ( గ్రామ సర్పంచ్) ఆంజనేయులు గార్లను కళ్యాణం నిర్వహణలో ఉండకూడదని, పూజలో కూర్చున్న సర్పంచ్ దంపతులను లేపి పంపి అవమానపరిచిన కమర్షియల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న వెంకట్రామరెడ్డి పై అతని అనుచరులపై కేసు నమోదు అయ్యింది. నిందితులను ఈరోజు వరకు రిమాండ్ కు పంపలేదు. దానితో సర్పంచ్ దంపతులు తీవ్ర భయాందోళనల కు గురవుతున్నారు.

కృష్ణ మండలం చేగుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ లింగప్ప పై గ్రామ సర్పంచ్ కుమారుడైన



సంజీవరెడ్డి గౌడ మరియు బసవరాజప్ప గౌడ లు దాడి చేసి తలలు పగలగొట్టి నారు. లింగప్ప ప్రాణ భయంతో ధావకానకు పోలీస్ స్టేషన్కు కారు తీసుకుని వెళ్తుంటే కారును అడ్డగించి రాళ్లతో కారు అద్దాలు ధ్వంసం చేసి మోటార్ సైకిల్ పై పోలీస్ స్టేషన్ వరకు తరిమి తరిమి రాళ్లతో కొట్టడం జరిగింది. తలపగిన లింగప్ప, రక్తస్రావమైన ఆయన కొడుకు, దెబ్బలు తిన్న ఆయన భార్య పోలీస్ స్టేషన్కు వెళ్లి న్యాయంకై దరఖాస్తు చేయడం జరిగింది. ఈ విషయంలో కేసు నమోదు అయినప్ప టికీ నిందితులను ఎవరిని అరెస్టు చేయలేదు. రిమాండ్కు పంపలేదు. దీనితో గ్రామంలో బసవరాజప్ప గౌడ గుంపు సమావేశాలను ఏర్పాటు చేస్తూ రాజీ కాకుంటే దళితులపై దాడి చేయడానికి కుట్రలు పన్నుతున్నాడని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు.

మద్దూరు మండలంలోని మోమినాపూర్ గ్రామ దళిత బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన స్వామి అనే టీచర్ పై, అసభ్యంగా ఉన్న వీడియోను కుట్రపూరితంగా వైరల్ చేసిన టీచర్ గుర్నాథ్ రెడ్డి పై మరియు ఇతరులపై కేసు నమోదు అయ్యింది. కానీ నిందితులు ఎవరిని ఇప్పటివరకు రిమాండ్కు పంపలేదు.

పై సంఘటనల్లో ఒక్కరిని కూడా ఇప్పటివరకు రిమాండ్కు పంపలేదు. అంతేకాక ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం దళితులపై దాడి జరిగిన సందర్భంలో దళితులకు అవమానం జరిగిన సందర్భంలో, తాసిల్దార్ గ్రామాన్ని సందర్శించి విచారణ జరిపి నిందితులను రిమాండ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఉన్నది. పై ఒక్క సంఘటనలో కూడా మెజిషియల్ పవర్ కలిగిన అధికారులు ఎవరూ కూడా సందర్శించలేకపోవడం ద్వారా అధికారుల నిర్లక్ష్యం బయటపడుతున్నదని వారు ఆరోపించారు. దీని ద్వారా ఇంకా అనేక సంఘటనలు వెలుగులకు రాకుండా పోతున్నాయని దళిత ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. అధికారులు దళితులపై జరుగుతున్న దాడుల విషయంలో నిందితుల పట్ల ఉదాసీన వైఖరి అవలంబించడం జరుగుతున్నదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా దళితులపై జరిగిన దాడుల విషయంలో నిందితులందరిని అరెస్టు చేసి రిమాండ్కు పంపి సమగ్ర విచారణ జరిపి దళితులకు న్యాయం జరిగేలా చూడాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలా కాని పక్షంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తదుపరి కార్యక్రమాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు ప్రభుత్వానికి తెలిపారు.

ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, కుల నిర్మూలనా పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు చంటి, ప్రజా కళామండలి జిల్లా అధ్యక్షులు రమేష్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు టీ మాధవ్, చేయూత స్వచ్ఛంద సంస్థ నాయకులు ఎజాజ్ సోఫీ, అంబేద్కర్ సంఘం నాయకులు పరిగి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నిలలో కౌన్సిలర్ గా గెలిచిన హిందూ ఫ్రెండ్స్ సభ్యులను సన్మానించిన తోటి సభ్యులు

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 29 (ప్రజా జ్యోతి)
ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన మున్సిపల్ కౌన్సిలర్లుగా ఎన్నికైన మిత్రులను ఘనంగా సన్మానించిన హిందూ ఫ్రెండ్స్ చారిటబుల్ గ్రూప్ సభ్యులు.పేట పట్టణంలోని వివిధ పాఠశాల లో 1990-91 ఎస్ఎస్సి బ్యాచ్ లో చదువుకున్న మిత్రులు ఏర్పరచిన హిందూ ఫ్రెండ్స్ చారిటేబుల్ ఆధ్వర్యంలో దింట్లో సభ్యులుగా ఉండి ప్రజాప్రతినిధులు గా ఎన్నికైన తోటి మిత్రులు ఒకటవ వార్డు కౌన్సిలర్ సత్యర ఘుపాల్ రెడ్డి,పదిహేనవ వార్డు కౌన్సిలర్ బండి రాజేశ్వరి శివరాం రెడ్డి,17వ వార్డు కౌన్సిలర్ కల్పన రఘు రామయ్య గౌడ్,21 వ వార్డు కౌన్సిలర్ కమాలపూర్ ప్రభాకర్ లను సన్మానించారు.
ఈ కార్యక్రమం హిందూ ఫ్రెండ్స్ చారిటేబుల్ అధ్యక్షుడు ధనంగేరి లక్ష్మికాంత్ ఆదక్షతన నిర్వహించిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు మాట్లాడుతూ మాకు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం పరుచుకొని



ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి వాటిని తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని.అందరూ కలిసిక ట్టుగా పార్టీలకతీతంగా పనిచేసి పట్టణ అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హిందూ ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు అమ్మపల్లి చెన్న రెడ్డి, పవడి కృష్ణ,సుతారి రాంరెడ్డి,నందు పటేల్, పోలేపల్లి వినోద్ కుమార్, సుధాకర్,బండి శివరాం రెడ్డి రాజేష్,వెంకటేష్,నాగర్జున రెడ్డి, డాక్టర్.తిరుపతి,సతీష్ గౌడ్,మల్లికార్జున ,చింత రఘు నాగమల్లేశ్,కొండ్లోల శ్రీనివాస్,,మన్నే జయ ప్రకాష్,సత్య నారాయణ,ప్రకాష్ గౌడ్,నారాయణ గౌడ్,శివ కుమార్ పాల్గొన్నారు.

# మైనర్ బాలికకు సంబంధించిన ఘటనలో 07 మంది నిందితులు రిమాండ్: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 29 (ప్రజా జ్యోతి)
మద్దూరు మండలం మోమినపూర్ గ్రామంలోని ZPHS, పాఠశాలలో మైనర్ బాలికకు సంబంధించిన ఘటనలో మొత్తం 7 మంది నిందితులను పోలీసులు రిమాండ్‌కు పంపినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు A1 చందేపల్లి స్వామి ప్రభుత్వ ఉపాధ్యాయుడు, పెదిరపాడు గ్రామానికి చెందిన ఇతను తన అధికారాన్ని దుర్వినియోగం చేసి బాలికతో అనుచితంగా ప్రవర్తించినట్లు సీసీ కెమెరాలలో నమోదు కాగా అట్టి సీసీ కెమెరాలు A2 గుర్నాథ్ రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఏర్పాటుచేసి ఆ వీడియోను A3 కర్ని చెన్నకేశవులు, ప్రభుత్వ, ఉపాధ్యాయుడు దాచిపెట్టి ఇతర నిందితులు A4 గుల్ల రవికుమార్, A5 బి ఆనంద్, A 6 విజయ్ కుమార్, A 7 మేకల రవి, సాక్ష్యాలను దాచిపెట్టడం, వీడియోను అనధికారికంగా పంచుకోవడం అదే గ్రామంలో డబ్బులకు రాజీ ప్రయత్నాలు చేయడం వంటి చర్యలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ కేసు విచారణ డీఎస్పీ నల్లపు లింగయ్య చేపట్టగా అట్టి మైనర్ బాలిక పై ప్రధాన నిందితుడు పాలు మార్లు అత్యాచారానికి పాల్పడినాడని విచారణలో వెల్లడైంది, అతనిపై, అతనికి సహకరించిన వ్యక్తులపై పోక్సో, ఐటీ, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టాల కింద కేసులు నమోదు చేసి సీసీ కెమెరాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని మొత్తం 7 మందిని రిమాండ్‌కు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నారాయణపేట జిల్లాలో, విద్యాసంస్థల్లో విద్యార్థులు భద్రత అత్యంత ప్రాధాన్యతగా భావిస్తున్నామని, ఇలాంటి ఘటనలు ఎక్కడైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా



అత్యవసర సమయంలో డయల్ 100 కి లేదా 112,1098 కి తెలియజేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సమస్యలను చట్టపరంగా పరిష్కరించ కుండా స్వయంగా రాజీ ప్రయత్నాలు చేయడం లేదా నేరాలను దాచిపెట్టడం వంటి చర్యలకు పాల్పడితే తీవ్రమైన నేరాలుగా పరిగణించి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్పీ హెచ్చరించారు.

# ఖాజీపూర్ గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తున్న గ్రామ సర్పంచ్ యం.సాయప్ప

గ్రామంలో లోవోల్టేజ్ సమస్యకు చెక్

నారాయణపేట జిల్లా మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి29:
మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో కొంతకాలంగా కొనసాగుతున్న తక్కువ వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ ఎం.సాయప్ప ముందడుగు వేశారు.గ్రామ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే స్పందిస్తూ సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదించి సమస్యపై దృష్టి సారించారు.గ్రా మంలో పలు ప్రాంతాల్లో తక్కువ వోల్టేజ్ కారణంగా ఇళ్లలో ఎలక్ట్రానిక్ పరికరాలు సరిగా పనిచేయకపోవడం,రైతులు ఇబ్బందులు ఎదుర్కొనడం వంటి సమస్యలు తలెత్తాయి.ఈ నేపథ్యంలో సర్పంచ్ స్వయంగా పరిస్థితిని పరిశీలించి,సమస్య తీవ్రతను అధికారులకు వివరించారు.దీంతో విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో తనిఖీలు నిర్వహించి, అవసరమైన



సాంకేతిక మార్పులు చేపట్టి వోల్టేజ్ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు ప్రారంభించారు.గ్రామ ప్రజలు సర్పంచ్ సాయప్ప,ఉప సర్పంచ్ బీమమ్మ వార్డు మెంబర్లు తీసుకున్న ఈ చొరవపై హర్షం వ్యక్తం చేస్తూ,సమస్యలను వెంటనే పరిష్కరించే నాయకత్వాన్ని అభినందించారు.విద్యుత్ అధికారులు స్పందించి సమస్య తీర్చినందుకు గ్రామ ప్రజల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్మెన్ గిరి నాయక్ వార్డు మెంబరు గోవిందు,చంద్రప్ప,నర్సిములు,లాలప్ప,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి

సమ్మిళిత సమగ్ర విద్యా విధానమైన కామన్ స్కూల్ సిస్టంను అమలు చేయాలి
విద్య పరిరక్షణ కమిటీ(SEC)

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 29 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక సమావేశం జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య వక్తలుగా తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర బాధ్యులు ఎం ఎన్ కిష్టప్ప పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారీలు హాజరై మాట్లాడారు. అందరికీ సమానమైన నాణ్యమైన విద్య కామన్ స్కూల్ విధానం ద్వారానే సాధ్యమవుతుందని ప్రభుత్వమే బాధ్యతగా ఉచిత నిర్బంధ విద్యను ప్రతి ఒక్కరికి అమలు చేయాలని కోరారు. ప్రభుత్వాలు మారినప్పు డల్లా ముఖ్యమంత్రులుగా ఉన్న వ్యక్తులు వారి ప్రత్యేక ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్నారు తప్ప ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి చొరవ చూపడం లేదన్నారు. అందులో భాగంగానే గత బిఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలకు ప్రాధాన్యత నిస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కిల్ డెవలప్మెంట్ పాఠశాలల పేరుతో వేల కోట్ల రూపాయలను గుప్పెడు విద్యార్థులు చదివే పాఠశాలలకు ఖర్చు పెడుతున్నది కానీ లక్షలాదిమంది విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోవడం లేదన్నారు. 584 రెవెన్యూ మండలాలకుగాను 570 పైచిలుకు మండలాలకు విద్యాపాలకులు లేరన్నారు. రాష్ట్రంలో ఉన్న డైట్ కళాశాలలు శాశ్వత బోధన సిబ్బంది నియామకం లేక ఉపాధ్యాయ నాణ్యత పై నకారాత్మక ప్రభావం చూపుతున్నది అన్నారు. విద్యారంగానికి ప్రతి సంవత్సరం బడ్జెట్లో కోత విధిస్తూ హేతుబద్ధీకరణ పేరుతో యతేచ్ఛగా ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నారన్నారు. ప్రాథమిక స్థాయిలో ప్రతి పాఠశాలకు హెడ్మాస్టర్ తో పాటు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని కోరుతున్నప్పటికీ ప్రభుత్వం తగినన్ని ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు అపన మ్మకమేర్పడేలా వ్యవహరిస్తుందన్నారు. సమాజంలో తల్లిదండ్రులు తమ ఆర్థిక పరిస్థితి ఏ కొంత మెరుగైన పిల్లలను చదివించడం కోసం ఖర్చు చేయడానికి సిద్ధపడుతున్నారని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలను దీనినీ ఆసరాగా చేసుకుని ప్రజల ఆర్థిక శక్తిని అనేకరకాలుగా పీల్చి పిప్పి చేస్తున్నా యన్నారు. పర్యవేక్షణ పోస్టులు భర్తీ చేయకుండా సరిపడా టీచర్లను కేటాయించకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు పనిచేయడం లేదు అనీ నింద వేయడానికి ప్రయత్నిస్తున్నారూ తప్ప ఇంత వేగంగా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు మరియు విద్యా ప్రమాణాలు పడిపోవడానికి కారణాలను అధ్యయనం చేయడం లేదనారు. దేశంలో విద్యా ప్రమాణాలలో అట్టడుగు స్థానంలో ఉన్న తెలంగాణను మెరుగైన స్థానంలో నిలబెట్టడానికి తక్షణమే విద్యారంగానికి కేటాయింపులు పెంచి ఖాళీగా ఉన్న బోధన బోధనేతర సిబ్బందిని పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు భర్తీ చేయాలన్నారు. దశలవారీగా కార్పొరేట్ విద్యా వ్యవస్థను రద్దుచేసి ప్రభుత్వ రంగంలోనే విద్యను కొనసాగించాలని అప్పుడే నాణ్యమైన విద్య ఆరోగ్యకరమైన పోటీ అలవడివిద్య రంగంలో విద్యా ప్రమాణాల నాణ్యత, మానవీయత పెరుగుతుందన్నారు. అనంతరం విద్యా పరిరక్షణ కమిటీ నారాయణపేట నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప ప్రధాన కార్యదర్శిగా డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, ధర్మరాజు సుదర్శన్, ప్రతాప్, సిద్దు కార్యదర్శులుగా దశరథ్ భరత్ కుమార్, చెన్నయ్య శేఖర్, సాయికుమార్ వెంకటేష్ కార్యవర్గ సభ్యులుగా దేవేందర్ వెంకటప్ప, హైమావతి గజలప్ప, ఉదయ్ కుమార్ రాము, వాళ్యనాయక్ పృథ్వి మరియు అసోసియేట్ అధ్యక్షులుగా ఎం వెంకట రాములు అసోసియేటర్ ప్రధాన కార్యదర్శిగా సూర్య ప్రకాష్ ను ఎన్నుకున్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయ విద్యార్థి యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# పాలిటెక్నిక్‌లో ప్లాటినం జూబ్లీ వేడుకలు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 29, (ప్రజా జ్యోతి) :** వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్లాటినం జూబ్లీ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.

దేశ విదేశాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయ వంతం చేశారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ & గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయి, ఎన్‌పిడిసిఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. పాలిటెక్నిక్ విద్యతో ఉన్నత శిఖరాలకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అన్ని విభాగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో కూడా ఈ కళాశాలకు చెందిన ఇంజినీర్లు ఉన్నారని తెలిపారు. బీటెక్ చదివిన వారికంటే పాలిటెక్నిక్ చదివిన వారికి ప్రాక్టికల్ నాలెడ్జ్ ఎక్కువగా ఉండి, త్వరగా ఉపాధి అవకాశాలు లభించి స్థిరపడతారని చెప్పారు. రూ.28 కోట్లతో నూతన భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల నూతన భవన ప్రారంభోత్సవానికి మళ్లీ పూర్వ విద్యార్థులందరూ రావాలని ఆకాంక్షించారు. తన కుటుంబానికి కూడా పాలిటెక్నిక్ విద్యతో అనుబంధం ఉందని, తన తండ్రి పాలిటెక్నిక్ చదివి ఉన్నత ఉద్యోగం సాధించారని, ఆ ప్రేరణతోనే తాను కలెక్టర్ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

**స్కిల్ ఉంటే అవకాశాలు అపారం :**

ఎన్‌పిడిసిఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, పాలిటెక్నిక్ విద్యకు గొప్ప ప్రాధాన్యం ఉందన్నారు. డిప్లమా, ఇంజినీరింగ్ మధ్య తేడా లేదని, నైపుణ్యమే విజయానికి మూలమని పేర్కొన్నారు. ఏఐ మనుషులను భర్తీ చేయదని, కొత్త సాంకేతికతలను నేర్చుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.

**పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రత్యేకత :** పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, ఈ కళాశాలలో చదవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ సమ్మేళనం ప్రత్యేకంగా నిలిచిందన్నారు. కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. నూతన భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

**ఉన్నత హోదాల్లో పాలిటెక్నిక్ విద్యార్థులు :** చిన్న స్థాయిలో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ నేడు సాంకేతిక విద్యలో విశిష్ట గుర్తింపు పొందింది. వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచింది. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు దేశవ్యాప్తంగా ప్రముఖ సంస్థల్లో ఉన్నత స్థానాలను అధిరోహించారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులుగా ఎదిగి కళాశాలకు కీర్తి తెచ్చారు. బీహెచ్ఈఎల్, ఎచ్ఏఎల్, జెన్‌కో, ఎన్‌పీడీసీఎల్, ఎచ్సీఎల్, డీఆర్‌డీవో, ఇస్రో, ఐడీపీఎల్ వంటి సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

**చరిత్ర - అభివృద్ధి పథం :** ఈ కళాశాల ప్రారంభదశలో అజంజాహి మిల్లు ప్రాంగణంలోని ఒక షెడ్డులో 120 మంది విద్యార్థులతో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులతో ప్రారంభమైంది. 1955 జూలై 10న 16 ఎకరాల విస్తీర్ణంలో నూతన క్యాంపస్‌కు శంకుస్థాపన జరిగింది. ప్రస్తుతం కళాశాలలో 1620 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 150 మంది అధ్యాపకులు, సిబ్బంది సేవలందిస్తున్నారు. 1995-96లో ఈసీఈ, కంప్యూటర్ కోర్సులు ప్రారంభమై, తరువాత సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు కూడా ప్రవేశపెట్టబడ్డాయి.

**జ్ఞాపకాల సందడి :** 20 నుంచి 80 సంవత్సరాల వయస్సు గల పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి అల్లర్లు, గురువులతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఎన్నేళ్ల తర్వాత స్నేహితులను కలవడం మరపురాని అనుభూతిగా భావించి ఆనందం వ్యక్తం చేశారు. తరగతి గదుల్లో మళ్లీ కూర్చొని ఉత్సాహంగా గడిపారు. తమ కాలేజ్‌ను "అమ్మ"గా భావిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. కార్యక్రమం కన్నులపండువగా సాగింది. కార్యక్రమ విజయానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. బైరి ప్రభాకర్, సంగీత కళాశాల బృందం, పూర్వ విద్యార్థులందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం

**- పరకాలలో ఎన్టీఆర్‌కు నివాళులు - జెండా ఆవిష్కరణ**




**పరకాల, మార్చి 29, (ప్రజాజ్యోతి) :** నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పరకాల నియోజకవర్గం వెలమవాడలో నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత అని పేర్కొన్నారు. ఆయన పాలనలో పేదల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కందుకూరి నరేష్, చిదురాల రామన్నతో పాటు ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శంకర్, బోయిని రాజశేఖర్, ఉపాధ్యక్షులు బోలోజీ స్వామి, కార్యదర్శి పసునూటి మంజుల, కార్యనిర్వాహక కార్యదర్శి మెహరాజ్ బేగం, మహిళ రాష్ట్ర కోశాధికారి నాయుకులు, గంగాధరి ఆంజనేయులు, బీసీ రాష్ట్ర నాయుకులు మల్లయ్య, పుల్లయ్య, బాలకృష్ణ, సాయిని మొగిలి, పట్టణ అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం అధ్యక్షులుగా అమ్మ రవి ఎన్నిక



**శాయంపేట మార్చి 30 ప్రజా జ్యోతి :** పెద్దకోడెపాక గ్రామంలో ఉన్న కురుమ కులస్తులు అందరూ కలిసి అమ్మ తిరుపతి ఆధ్వర్యంలో కురుమ సంఘం, బీరన్న ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురుమ సంఘం అధ్యక్షుడిగా అమ్మ రవి, ఉపాధ్యక్షులు సవ్వాసి రమేష్, జనరల్ సెక్రెటరీగా బుట్టి చంద్రమోహన్, సంయుక్త కార్యదర్శిగా యార రాజ్ కుమార్, కోశాధికారిగా నంద సుమన్ మరియు బీరన్న ఆలయ కమిటీ ప్రెసిడెంట్‌గా సవ్వాసి బీరయ్య వైస్ ప్రెసిడెంట్‌గా అమ్మ సురేష్ సభ్యులుగా కోరే భాస్కర్, బుట్టి బీరయ్య,ముఖ్య సలహాదారుడుగా సవ్వాసి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల ఐక్యత కొరకు ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ కులాన్ని ఐకమత్యంతో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. అనాదిగా వస్తున్న ఆచారాల ప్రకారం పెద్ద కురుమ వారిదే బొట్టు మరియు కంకణం కురుమ సంఘం మరియు బీరన్న ఆలయ కమిటీలు అనేవి కుల అభివృద్ధి కార్యక్రమాలను చూసుకోవాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఏప్రిల్ 5 న బీరన్న పండుగ ను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అమ్మ రాజయ్య, అమ్మ భద్రయ్య, బుట్టి కుమార్ స్వామి, బుట్టి రాజయ్య, అమ్మ రవి, అమ్మ మల్లయ్య, అమ్మ శ్రీనివాస్, బుట్టి రవీందర్, బుట్టి సుధాకర్, బుట్టి కొమురయ్య, అమ్మ సాంబయ్య, సవాసి సురేష్, అమ్మ వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ నడకతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి..

**- బెస్ట్ వాకర్ సన్మాన గ్రహీత బిట్ల సత్యనారాయణ**



**సంగెం, మార్చి 29 (ప్రజాజ్యోతి) :** ప్రతి రోజూ వాకింగ్ చేయడం వల్ల ప్రాణాంతక రోగాలని సైతం జయించవచ్చునని బెస్ట్ వాకర్ సన్మాన గ్రహిత బిట్ల సత్యనారాయణ అన్నారు. ఆదివారం రోజున సంగెం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...నడక వలన బి.పి.షుగర్ వంటి అనేక రోగాలను క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను కూడా జయించవచ్చునని ప్రతి రోజూ వాకింగ్ చేయడం వలన ఆరోగ్యంతో పాటు రోజూ వారి కార్యక్రమాల్లో ఉత్సాహంగా ఉంటారని మిగతా వారికంటే అన్ని రంగాల్లో ముందుంటారని అన్నారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని,నడకవలన యువత పెడదోవ పట్టకుండా ఆరోగ్యంగా ఉంటారని పిలుపునిచ్చారు.ప్రస్తుత కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకున్న వారే అత్యంత ధనవంతులని పేర్కొన్నారు..ఈ సందర్భంగా సంగెం వాకర్స్ అసోసియెషన్ని అంతర్జాతీయ వాకర్స్ అసోసియోషన్ కి అనుసంధానం చేస్తు రిజిస్ట్రేషన్ చేయిస్తున్నట్లుగా నిర్వాహకులు గుండేటి కుమారస్వామి,పులి వీరాస్వామి,కోడూరి సదయ్య ప్రకటించారు..ఈ కార్యక్రమంలో సంగెం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పేర్ల రమేష్,గుండేటి బాబు,ఇప్పకాయల మనోహర్,ఇప్పకాయల విజయ్,ఎలుకుర్తి బుచ్చిరెడ్డి,కందగట్ల వెంకటేశ్వర్లు,ఎడ్ల వినోద్,గోపతి రాజ్ కుమార్,కలకొండ గురుమూర్తి,సింగారపు ఏలియా,జున్న రాజు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## గోపనపల్లిలో రూ.6 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం..!

**- గ్రామ అభివృద్దే లక్ష్యం.. - సర్పంచ్ నాంపల్లి విజయ-అశోక్**



**పర్వతగిరి, మార్చి 29 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు స్థానిక సర్పంచ్ నాంపల్లి విజయ-అశోక్ శ్రీకారం చుట్టారు.గ్రామంలోని అంతర్గత రోడ్లను మెరుగుపరిచే చర్యల్లో భాగంగా సుమారు రూ.6 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి (జజ) రోడ్డు పనులను ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులతొ కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ విజయ మాట్లాడుతూ..గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు.వర్షాకాలంలో బురద రోడ్ల కారణంగా గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఈ నిధులను కేటాయించినట్లు పేర్కొన్నారు.నాణ్యతతో కూడిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున,ఆలయ చైర్మెన్ కారింగుల రాము,6వ వార్డు మెంబర్ రొడ్డ దిలీప్,8వ వార్డ్ మెంబర్ అల్లాడి సుజాత రమేష్,9వ వార్డు మెంబర్ నాంపల్లి నీలమ్మ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని రవికుమార్,బోయిని అనిల్,గ్రామ పెద్దలు,యూత్ నాయకులు వివిధ హోదాలో ఉన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి..!

- వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ జీ.సంధ్యారాణి
- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రేరణాత్మక తరగతి
- ప్రభుత్వ లక్ష్యం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్






**సంగెం, మార్చి 29 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని కేజిబివి పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక "ప్రేరణాత్మక తరగతి" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ జీ.సంధ్యారాణి హాజరై విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలో వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ కృషి ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజంపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మెరుగైన వసతులను వినియోగించుకుని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు.? ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండే ఒక గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాని కోసం నిరంతరం శ్రమించాలని వివరించారు.పరీక్షల సమయంలో ఒత్తిడికి లోను కాకుండా,సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో అవగాహన కల్పించారు.చదువుతో పాటు పెద్దలను గౌరవించడం,సామాజిక బాధ్యత కలిగి ఉండటం వంటి నైతిక విలువల ప్రాముఖ్యతను తెలియజేశారు.విద్యా రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ఊతం,స్కాలర్‌షిప్‌లు మరియు మౌలిక సదుపాయాల గురించి వివరించారు.తహసీల్దార్ రాజ్ కుమార్ ఎంపీడీఓ రవీందర్ మాట్లాడుతూ..99 రోజుల ప్రగతి ప్రణాళికలో విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నామని విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపడమే ఈ ప్రేరణాత్మక తరగతుల ముఖ్య ఉద్దేశ్యమని భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.నీలిమ ఉపాధ్యాయ బృందం,ఫ్లోరెన్స్ టి.రమేష్(మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్,)తదితరులు పాల్గొన్నారు.

## మన్‌కీ బాత్' కార్యక్రమంను వీక్షించిన బిజెపి నాయకులు



**నర్సంపేట మార్చి 29 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట పట్టణంలోని సర్వాపురం 179వ బూత్‌లో మన్ కీ బాత్ కన్వీనర్ కాసుల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ మార్చి 29, 2026న ప్రసారం చేసిన 132వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో, దేశ ప్రజల విజయాలు, సామాజిక మార్పు నవభారత ఆశలపై తన ఆలోచనలను పంచుకున్నారు. ఈ నెలవారీ రేడియో కార్యక్రమం, యువత, రైతులు, మహిళల స్ఫూర్తిదాయక కథనాలను హైలైట్ చేస్తూ, సమష్టి కృషితో సాధించగల అభివృద్ధిని నొక్కి చెప్పరు. 132వ ఎపిసోడ్ యొక్క ముఖ్యాంశాలు సామాజిక స్ఫూర్తి దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజల విజయ గాథలు, కష్టపడి పైకొచ్చిన వారి కథలనుప్రధాని, పంచుకున్నారు. ప్రజా భాగస్వామ్యం: పౌరుల నుండి సేకరించిన సూచనలు, ప్రశ్నలకు ఆయన ఈ వేదిక ద్వారా సమాధానాలిస్తూ, ప్రజాస్వామ్య బలోపేతంలో వారి పాత్రను అభినందించారు. నిర్మాణాత్మక మార్పు నవభారత నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం, యువత యొక్క ఆవిష్కరణలు, మహిళల సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ కార్యక్రమాన్ని వీక్షించిన వారిలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, జూలూరు మనీష్ గౌడ్ సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ పోనుగోటి రవీంద్ర చారి, పొదిళ్ల రాంచందర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల ఒత్తిడిని జయించండి

- ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి
- జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా దేవి



**వర్ధన్నపేట మార్చి 29, ప్రజా జ్యోతి :** పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొంటే విజయం సాధ్యమే అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం వర్ధన్నపేటలోని ప్రభుత్వ బీసీ వెల్ఫేర్ కాలేజ్ గర్ల్స్ హాస్టల్‌ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మమేకమై వారి చదువు, పరీక్షల సన్నాహాలు, హాస్టల్ సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కల్పిస్తూ క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదలతో చదువుకుంటూ పాఠాలను పునరావృతం చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ఒత్తిడికి లోనుకాకుండా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని, సందేహాలు వచ్చినప్పుడు ఉపాధ్యాయులు, వార్డెన్లను సంప్రదించాలని తెలిపారు. సరైన నిద్ర, పోషకాహారం, వ్యాయామం మానసిక ప్రశాంతతకు ఎంతో ఉపయోగకరమని వివరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలు, కేజీబీవీ విద్యాసంస్థలలో విద్యార్థులకు స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, పరీక్షల భయాన్ని తొలగించడమే ఈ కార్యక్రమాల లక్ష్యమని చెప్పారు. అనంతరం హాస్టల్ స్టోర్‌రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, ఆహార పదార్థాల నాణ్యత, నిల్వ విధానంపై సమీక్షించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చదువుకు అనుకూలమైన వాతావరణం కల్పించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీబీసీడీవో పుష్పలత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు, హాస్టల్ వార్డెన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ అడుప నర్సింగరావు**



**నర్సంపేట మార్చి 29 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ అడుప నర్సింగరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం కు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పండ్ల పంపిణీ చేశారు.బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధిని చేయడం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆనాడు పేదవాడి ఆకలి తీర్చడానికి అన్న ఎన్టీ రామారావు తీసుకున్న నిర్ణయమే తెలుగుదేశం పార్టీ అని రెండు రూపాయలకే కిలో బియ్యం, 50 రూపాయలకే హార్స్ పవర్, కూడు గుడ్డ నినాదంతో, పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేస్తూ మహిళలకు ఆస్తిలో హక్కును కల్పిస్తూ ఇలా ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చింది ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు రాజ్యాధికారం ఇచ్చి రాజకీయంగా ముందుకు నడిపించింది తెలుగుదేశం పార్టీ మొట్టమొదటి సారి పార్లమెంట్ లో దళితుడిని స్పీకర్ చేసింది తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా రెవెన్యూ అందిస్తున్న హైదరాబాద్‌ను తీర్చిదిద్దింది తెలుగుదేశం పార్టీ, ఇలా ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ ఫలాలను అందించింది తెలుగుదేశం పార్టీ తెలుగు రాష్ట్రాల్లో కీలకంగా ఉన్న ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీలో ఓనమాలు నేర్చుకొని వెళ్లిన వారేనని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎంత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీ విని ఎరగని మెజార్టీని ప్రజలు అందించారని రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో కూడా బలమైన శక్తిగా ఎదుగుతుందని వారు ఆశ భావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొక్కు జంపయ్య, అల్లాడి వెంకట నారాయణ, నాయిని కుమార్, చల్ల నరేందర్ రెడ్డి,మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న కార్యదర్శిని సన్మానిస్తున్న జిపి సిబ్బంది



**మంగపేట మార్చి 29 ప్రజాజ్యోతి :** కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం గ్రామానికి బదిలీపై వెళ్తున్న మంగపేట గ్రామపంచాయతీ కార్యదర్శి బొట సురేష్ దంపతులను గ్రామ పంచాయితీ సిబ్బంది ఆదివారం శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ మంగపేటలో పనిచేసిన అనుభవం మర్చిపోలేని ఇక్కడి ప్రజలు, అధికారులు, విలేకరులు అన్నివేళలా సహకరించాలని వారి సహకారం మరువలేనిదని గ్రామపంచాయతీ సిబ్బంది కూడా పారిశుధ్యం పనుల విషయంలో సహకరించారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది రవి,రాజేశ్వర్ రావు, శ్రీనివాస్, నర్సింహమూర్తి, ప్రభాకర్, విరాస్వామి, వెంకటేశ్వర్లు, అలివేలు, లక్ష్మీ, మహబూబి, పుల్లయ్య, సమ్మయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా జ్యోతి ఎఫెక్ట్

# నల్ల లీకేజీపై స్పందించిన సర్పంచ్

**మెండోరా:మార్చి /29 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం నుండి నెహ్రూ విగ్రహానికి వెళ్లే మార్గమధ్యలో ఏర్పడిన త్రాగునీటి లీకేజీ సమస్యకు చివరికి పరిష్కారం లభించింది. ఈ సమస్యపై ఇటీవల "ప్రజా జ్యోతి"లో వెలువడిన కథనానికి స్పందించిన గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ వెంటనే చర్యలు చేపట్టారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్, సంబంధిత సిబ్బందిని వెంట తీసుకుని ఘటనాస్థలికి చేరుకుని లీకేజీకి మరమ్మత్తు చేయించారు. దీంతో వృథాగా పోతున్న త్రాగునీరు నిలిచిపోయి, కాలనీ ప్రజలకు మళ్లీ సరైన విధంగా నల్లాల ద్వారా నీటి సరఫరా ప్రారంభమైంది. ఈ చర్యపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన "ప్రజా జ్యోతి"కు, వెంటనే స్పందించిన సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# కేటాయింపులేని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

– నిర్లక్ష్యానికి నిదర్శనం







**మెండోరా: మార్చి /29 (ప్రజా జ్యోతి)** మెండోరా మండల కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పటికీ లబ్ధిదారులకు కేటాయించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. లిస్టులో పేర్లు వచ్చినప్పటికీ అర్హులైన పలువురు కుటుంబాలకు ఇళ్లు అందకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇళ్ల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులు ప్రస్తుతం అద్దె ఇళ్లలోనే జీవనం సాగిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల నెలా అద్దె చెల్లించడం భారంగా మారిందని, ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న తమకు నిరాశే మిగిలిందని బాధితులు వాపోతున్నారు. దిలా ఉండగా, నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిస్థితి దారుణంగా మారింది. డబుల్ బెడ్ రూమ్ ల ఇండ్ల చుట్టూ ముండ్ల చెట్లు, అడవి మొక్కలు విస్తరించి ఇండ్లు అరణ్యాన్ని తలపిస్తున్నాయి. శుభ్రత, సంరక్షణ లేకపోవడంతో ఆ పరిసరాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైనట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇళ్ల కేటాయింపులో జరుగుతున్న ఆలస్యంపై స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాలనీలో శుభ్రత పనులు చేపట్టి, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకుని, లబ్ధిదారుల కలలు కన్నా ఇల్లు అందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

– 5,662 కేసులకు రాజీ పరిష్కారం

– సైబర్ బాధితులకు తిరిగి రూ. 31.82 లక్షలు నిజామాబాద్ సిపి తెలిపారు



**నిజామాబాద్ రూరల్: మార్చి 29 (ప్రజా జ్యోతి)** జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 5,662 కేసులను రాజీ మార్గంలో పరిష్కరించినట్లు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. గత నెల రోజులుగా చేపట్టిన ప్రత్యేక చర్యల ఫలితంగా మార్చి 28 వరకు నిర్వహించిన లోక్ అదాలత్‌లో ఐపీసీ, బీఎన్ఎస్, ఎస్ఎల్ఎల్‌కు సంబంధించిన 621 కేసులు, సైబర్ క్రైమ్ 134 కేసులు, ఈ-పెట్టి 2,190 కేసులు, డీడీ ఓ ఎంవీ యాక్ట్ కింద 2,717 కేసులు రాజీ కుదిరినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, చిన్నపాటి వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ మంచి వేదిక అని తెలిపారు. అనవసర గొడవలకు దూరంగా ఉండాలని, రాజీ మార్గమే ఉత్తమ మార్గమని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ శాఖ, 134 సైబర్ కేసుల్లో బాధితులకు రూ. 31,82,649ను తిరిగి అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. సైబర్ మోసాలకు గురైన ప్రజలు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేసిన సైబర్ క్రైమ్ ఏసీపీ వై. వెంకటేశ్వర్ రావు, సీఐ ముఖిద్ పాషా, సీసీఆర్‌బీ సీఐ అంజయ్య, కోర్టు డ్యూటీ సిబ్బంది, సైబర్ సెల్ సిబ్బందిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

## మెట్టు తండాలో

# డ్రైనేజీ పనుల ప్రారంభించిన సర్పంచ్



**నిజామాబాద్ రూరల్ : మార్చి, 29 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం జంగిలోడి తండ గ్రామపంచాయతీ పరిధిలోని మెట్టు తండాలో గ్రామపంచాయతీ నిధులతో చేపట్టిన డ్రైనేజీ పనులను సర్పంచ్ భూక్య గంగాధర్ ప్రారంభించారు. గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపరచడం, మురుగు నీటి సమస్యలను నివారించడం లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి ఆదేశాల మేరకు ఈ అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న, ఉప సర్పంచ్ కౌసల్యా, రెడ్డి రమేష్, తండా పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ

# సభ్యురాళ్లకు ఉల్లాస్ పరీక్ష నిర్వహణ



**మెండోరా:మార్చి /29 (ప్రజా జ్యోతి):** మండలంలోని దూదిగాం గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సంఘ సభ్యురాళ్లకు ఉల్లాస్ సాక్షరత పరీక్షను ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షను గ్రామంలోని నిర్ణీత కేంద్రంలో సక్రమంగా నిర్వహించగా, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాబా పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణను పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు విద్యలో ముందుకు రావడం సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే మహిళా సంఘ సభ్యురాళ్లు పెద్ద సంఖ్యలో హాజరై పరీక్ష రాయడం పట్ల గ్రామ పెద్దలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు నో.. జీవనానికి యెస్.. 2కే రన్‌తో అవగాహన













**నిజామాబాద్ రూరల్: మార్చి, 29 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా 2కే రన్ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ చౌరస్తా వద్ద ప్రారంభమైన ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. డ్రగ్స్ కు నో జీవనానికిఎస్ నినాదంతో నిర్వహించిన ఈ రన్ ద్వారా యువతలో సన్మార్గం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తు అని, వారి శక్తి సామర్థ్యాలను సరైన దిశలో వినియోగించుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. క్రీడలు, వ్యాయామం వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని, డ్రగ్స్ వంటి వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం, విక్రయాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఆయన, ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే 100 లేదా 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్ ఫ్రీ సమాజ నిర్మాణానికి ప్రజలు, యువత, మీడియా సహకారం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు నృత్యాలు, నాటకాల ద్వారా మత్తు పదార్థాల దుష్పరిణామాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. అనంతరం బైపాస్ చౌరస్తా నుంచి ఐడీఓసి కార్యాలయం వరకు 2కే రన్ నిర్వహించారు. రన్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కమిషనర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి, ఏసీపీ ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు ఎండి షరీఫ్, ఆనంద్ సాగర్, పోలీస్ సిబ్బంది, గిరిరాజు, సీఎస్ఐ, వివేకానంద, డైట్ తదితర విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ రాజరాజేశ్వర గరుడ నర నంది సేవ









**రామారెడ్డి మార్చ్ 29 (ప్రజా జ్యోతి)** ఉభయ ఆలయాలలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి గరుత్మంతుడు పల్లకి సేవ అదేవిధంగా రాజరాజేశ్వర స్వామి నరనంది సేవ ఆదివారం ఉదయం అంగరంగ వైభవంగా గ్రామంలోని పురవీధుల గుండా భక్తులకు దర్శనం కల్పించారు. అత్యంత సుందరంగా అలంకరించిన పల్లకి సేవ లో కన్నుల విందుగా ఉత్సవమూర్తులను పొందుపరిచడం జరిగింది. మహిళలు మంగళ హారతుల తో, చక్కెర ప్రసాదం, బెల్లం లాంటి తీపి వస్తువులను పంచడం ఆనవాయితీ ఈ యొక్క బ్రహ్మోత్సవాలలో గరుడ సేవా నరనంది సేవలు అత్యంత ప్రాధాన్యమైనవి అని గ్రామంలోని భక్తులు నమ్ముతారు.

**గరుత్మంతుడు గరుడసేవ....!**

ఆదివారం ఉదయం గరుత్మంతుడు (గరుడ) వేద స్వరూపుడు. భగవంతుడిని మోసే భాగ్యం పొందిన పరమ భక్తుడు. అందుకే గరుడ సేవను వీక్షించడం వల్ల సర్వ పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. గరుడ సేవ అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల లో భాగంగా జరిగే ఈ ఉత్సవాల్లో శ్రీరామనవమి తదుపరి గరుడ వాహన సేవ జరుగుతుంది. ఈ రోజున స్వామివారికి అత్యంత పురాతనమైన, విలువైన 'మకరకంటి', 'సహస్రనామ మాల' మరియు 'లక్ష్మీ హారం' వంటి ఆభరణాలను అలంకరించడం స్వామి వారి ప్రీతి. గరుడ వాహనంపై ఉన్న స్వామివారిని దర్శించుకోవడం వల్ల జ్ఞానం, మోక్షం మరియు సుఖశాంతులు లభిస్తాయని భక్తుల నమ్మకం. ఈ యొక్క స్వామివారి సేవను అత్యంత పవిత్రంగా నియమ నిష్ఠలతో ఘనంగా ఈ సేవను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

**రాజరాజేశ్వర స్వామి వారికి నర నంది వాహన సేవ..!**

సాధారణంగా ప్రముఖ శైవ క్షేత్రాలలు (శివాలయాలలో) బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఒక విశిష్టమైన వేడుక. సాధారణంగా శివుడు నంది (వృషభం) మీద ఊరేగుతాడు. అయితే, కొన్ని ప్రత్యేక సందర్భాలలో లేదా నిర్దిష్ట క్షేత్రాలలో నర నంది వాహనాన్ని ఉపయోగిస్తారు. ఇక్కడ 'నర నంది' అంటే మానవ రూపం కలిగిన నంది (నందికేశ్వరుడు). ఈ వాహనం చూడటానికి మనిషి శరీరం, నంది ముఖం కలిగి ఉంటుంది. కొన్నిచోట్ల నంది దేవుడు మానవ రూపంలో ఉండి స్వామివారిని మోస్తున్నట్లుగా ఉంటుంది. నంది కేశ్వరుడు కేవలం వాహనమే కాదు, శివుని పరమ భక్తుడు మరియు గణాలలో ముఖ్యుడు. భక్తుడు భగవంతుడిని తన భుజాల పై మోస్తూ సేవించుకోవడం ఈ సేవలోని అంతరార్థం. నంది వాహన సేవ అత్యంత కీలకం. నర నంది సేవ అనేది అనేక పురాతన శివాలయాలలో నంది సేవ చాలా ప్రసిద్ధి. నర నంది వాహనం పై ఉన్న స్వామివారిని దర్శించుకోవడం వల్ల అహంకారం నశిస్తుందని, మానసిక శాంతి కలుగుతుందని, శివకృప లభిస్తుందని భక్తులు నమ్ముతారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రంగు రవీందర్ గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కుశనోళ్ళ రమేష్, సెక్రటరీ రాజేందర్, కోశాధికారి సొడం నవీన్, గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, సుంకోజి గంగాధర్, మెడికల్ శ్రీనివాస్, ఫెర్టిలైజర్ నాగరాజు, డిష్ శ్రీను, మైపాల్, ఎర్రోళ్ల రాజు, పాలకవర్గ సభ్యులు, పిప్పరి లింబాద్రి, బి. బాలేష్, జి. స్వామి, ఆలయ పూజారులు, పండితులు, ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# అమ్మలకు అక్షరాభ్యాసం

– ఉల్లాస్ పరీక్ష విజయవంతం







**గాంధారి, మార్చి 29 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ఎస్ హై స్కూల్‌లో మహిళలకు నిర్వహించిన ఉల్లాస్ పరీక్ష కార్యక్రమం ఆదివారం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 70 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని పరీక్ష రాశారు. మహిళల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ రేణుక-సంజీవ్ యాదవ్, డిపిఎం రాజయ్య, ఏపిఎం ప్రసన్నకుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించడంలో సిసి గొర్రె రాములు, సిఏలు లక్ష్మీదేవి, స్వప్న, లక్ష్మీ, ప్రియ, ప్రియాంక, కవిత, వనిత, సవిత కీలక పాత్ర పోషించారు. అలాగే గ్రామ సంఘం అధ్యక్షులు మమ్మాయి సాయవ్వ, హైమాబేగం, నిర్మలమ్మ తదితరులు కార్యక్రమంలో పాల్గొని మహిళలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మహిళల అక్షరాస్యత పెంపొందించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు.

## జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో

# మూల్యాంకన పరీక్షలు: సర్పంచ్ ధర్మ తేజ



**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 28 (ప్రజాజ్యోతి)** ఉల్లాస్ నవ భారత సాక్షారత కార్య క్రమంలో భాగంగా మూల్యాంకన పరీక్ష ఆదివారం బిర్కూర్ మండలం లోని పి యం జె డ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల లో మూల్యాంకన పరీక్ష నిర్వ హించడం జరిగింది .ఇట్టి కార్యక్రమ యొక్క ముఖ్య ఉద్దేశం చదవడం ,రాయడం లో వయోజన మహిళలకు ప్రాథమిక అంశాలు పై మూల్యాంకన పరీక్ష నిర్వ హించడం జరిగింది. 8 పేజీలతో కూడిన 20 ప్రశ్నల సరళి నీ వయోజనులకు 150 మార్కులకు ఇవ్వ నైనది. ఇట్టి కార్య క్రమంలో గౌరవ బిర్కూర్ సర్పంచ్ శ్రీ అరిగే ధర్మ తేజ బిర్కూర్ మండల విద్యాధికారి శ్రీ వెంకన్న బిర్కూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ వర్డ్ మెంబర్ నవీన్ సందర్శించడం జరిగింది పరీక్ష నిర్వాహకులు కె పి సిబ్బంది సీసీ భూమయ్య వి ఓ ఏ నాగమణి,హైమవతి శృతి జీవిత మేహరున్నిష నిర్వహించారు

# గ్రామీణ విద్యాభివృద్ధికి ఉల్లాస్ బాటలు

– ఏటీఎం సుభాష్ గౌడ్




**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చి 29 :** వెల్దుర్తి మండలంలోని గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉల్లాస్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా, అక్షరాస్యత పెంపు, విద్యా అవగాహన విస్తరణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామస్థాయిలో మంచి స్పందనను సాధిస్తోంది. ఈ కార్యక్రమాన్ని ఏపిఎం సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో సమర్థవంతంగా నిర్వహించారు. గ్రామాల వారీగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల్లో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సీసీలు, వివోఏలు తదితర సిబ్బంది చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెద్దలు, చదువు మానేసిన వారు కూడా ఉత్సాహంగా పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం సుభాష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో అక్షరాస్యత శాతం పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించనున్నట్లు పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధలతోలో శ్రీ కోదండరామస్వామి పల్లకి సేవలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 29:** శివ్వంపేట మండల కేంద్రంలో శ్రీ కోదండరామస్వామి పల్లకి సేవలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయం నుంచి ప్రారంభమైన పల్లకి ఊరేగింపు గ్రామ వీధులంతా భక్తి వాతావరణాన్ని నెలకొల్పింది. "రామ రామ" నామస్మరణతో భక్తులు ఊరేగింపులో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారు. మహిళా భక్తులు శ్రీరాముడికి మంగళ హారతులు ఇస్తూ,పూలతో పల్లకిని సాదర స్వాగతం పలుకుతున్నారు. పల్లకి సేవలో చిన్నారుల నుంచి పెద్దల వరకు గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తుల సందడి మధ్య పల్లకి గ్రామంలోని ముఖ్య వీధుల గుండా ప్రదర్శనగా తీసుకెళ్లబడింది. ఈ సందర్భంగా వేద పండితులు,గ్రామ పురోహితులు శాస్త్రుల వామన శర్మ మాట్లాడుతూ,ఈ ఉత్సవాలు భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అలాగే గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్,ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం,ఆలయ పూజారి చందు కలిసి ఒక ప్రకటనలో ఏప్రిల్ 2వ తేదీ గురువారం రోజున గరుడసేవను ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ గరుడసేవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# నేడే శివ్వంపేటలో తై బజార్ టెండర్ వేలం



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 29:** శివ్వంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీకి సంబంధించిన తై బజార్ టెండర్ వేలం నేడు (సోమవారం) నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తై బజార్ టెండర్‌ను బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేలంలో స్థానిక గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ ముదిరాజ్,ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు గ్రామస్తుల సమక్షంలో ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.25,000 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని,అత్యధిక మొత్తాన్ని కోట్ చేసిన వారికి టెండర్ కేటాయించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## అక్రమ ఇసుక రవాణాపై

# డిఎస్పి నరేందర్ గౌడ్ ఉక్కుపాదం

– రాత్రి వేళలో ప్రత్యేక పోలీస్ బృందాల తనిఖీలు

**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చ్ 29:** వెల్దుర్తి మండలం పంతులపల్లి -- బస్వాపూర్ గ్రామ శివారులో 28.03.2026 అర్ధరాత్రి సమయంలో అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు గుర్తించి అడ్డుకున్నారు. అనంతరం ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. వెల్దుర్తి మండలంలో అక్రమ ఇసుక తవ్వకం, రవాణా జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రాత్రి గస్తీ, వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకం లేదా రవాణా



చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నరేందర్ గౌడ్ హెచ్చరించారు.

# అంగరంగ వైభవంగా రంగా నాయకుల రథోత్సవం



**గజ్వేల్ మార్చి 29(ప్రజా జ్యోతి):** జగదేవపూర్ మండల కేంద్రంలో కోరిన కోరికలు తీర్చే రంగనాయకుల స్వామి ఆలయంలో రథోత్సవంతో ముగిసిన ఉత్సవాలు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మన్నే ప్రకాష్, ఆలయ అర్చకులు రఘు పంతులు మాట్లాడుతూ అతి పురాతన శ్రీ శ్రీ రంగనాయకి సమేత రంగానయక స్వామి ఆలయం లో ప్రతి రోజు దీప దుప నైవేద్యం తో స్వామి వారు పూజలు అందుకుంటున్నారు. సంతానం లేని వారికీ ఈ ఆలయంలో మొక్కుకుంటే సంతానం కలుగుతుందన్నారు. ఎలాంటి బాధలు ఉన్న స్వామి సన్నిధికి వచ్చి మొక్కుకుంటే కోరిన కోరికలు తిరుతాయి అని తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి పండుగ నుండి మూడు రోజులు ఉత్సవాలు జరుగతాయన్నారు. గ్రామ ప్రజలు తండోపతండాలుగా వచ్చి స్వామివారి సేవలో పాత్రలు కావాలన్నారు. రథోత్సవం అనంతరం నిర్వాహకులు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అనవాయితీ అన్నారు. ఆలయ నిర్వాహకులు మన్నే ప్రకాష్ మాట్లాడుతూ ఆలయం అభివృద్ధికి సహకారం అందిస్తున్న ప్రతి ఒక్క దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ ప్రజలకు పెద్దలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఆలయ నిర్వాహకులు మన్నే రవి,మన్నే సందీప్, మన్నే వారికుటుంబం, అర్చకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం: కలెక్టర్

– భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం వన దుర్గ భవాని మాత

– దుర్గామాత ఆశీస్సులతో జిల్లాలో ప్రజలందరూ అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలి

– కలెక్టర్ దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ కార్యనిర్వాహణాధికారి, అర్చకులు

– ఏడుపాయల వన దుర్గ భవాని మాతనుదర్శించు కున్న జిల్లా కలెక్టర్ దంపతులు





**మెదక్ (ప్రజాజ్యోతి ) 29 మార్చి :** మంజీరా నదీ తీరాన వెలసిన అత్యంత మహిమాన్విత క్షేత్రంహోఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం అని. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం వన దుర్గ భవాని మాత అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ఏడుపాయల దుర్గామాతను మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకు ని మొక్కులు చెల్లించుకు న్నారు. ఆలయ ఈవో వీరేశం, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారి పేర ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లాలో ఏడుపాయల దుర్గా భవానీ దేవత యొక్క అత్యంత గౌరవనీయమైన మందిరంగా పేర్కొన్నారు . కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతూ ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటా రని అన్నారు. మామూలు రోజుల్లో ఒక మాదిరిగా ఉండే భక్తుల రద్దీ ఆదివారాలలో అధిక సంఖ్యలో భక్తులు తాకిడికనుగుణంగా సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా భక్తులకు సౌకర్యాలు ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రతంగా ఉంచడంలో నిర్వాహకుల సేవలను కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈవో వీరేశం సిబ్బంది శ్రీనివాస్, అర్చకులు పాల్గొన్నారు.

# సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్

– రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా



**గజ్వేల్ మార్చి 29 (ప్రజా జ్యోతి):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా మాట్లాడుతూ... సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అలాగే ఇటీవల నిర్వహించిన లయన్స్ క్లబ్ రీజియన్ మీట్ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ,సేవ చేసేవారు లయన్స్ క్లబ్ లో చేరాలని పిలుపునిచ్చారు. అనంతరం వచ్చే రెండు నెలల తర్వాత నిర్వహించే కొత్త లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ పాలకవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు ఉప్పల మెట్టయ్య,లయన్ పరమేశ్వర చారి, నేతి శ్రీనివాస్, డాక్టర్ కుమారస్వామి, రాధాకృష్ణ, దొంతుల సత్యనారాయణ, మల్లేశం గౌడ్,టీచర్ సత్యనారాయణ, విజయ్ భాస్కర్, తాటి రాములు, ఎల్లం రాజు, టీచర్ సంతోష్, దూబకుంట లక్ష్మణ్,లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి వెలుగు ఇల్లాలు

# అక్షరాస్యతతోనే మహిళా సాధికారత

– చేర్యాల ఎస్సై అపూర్వ రెడ్డి



**చేర్యాల మార్చి 29(ప్రజాజ్యోతి):** చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామ పాఠశాలలో ఈరోజు మహిళల కోసం ప్రత్యేకంగా "అక్షరమాల" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల ఎస్సై అపూర్వ రెడ్డి మాట్లాడుతూ.. "ఇంటికి వెలుగు ఇల్లాలు" అని, ఒక మహిళ చదువుకుంటే ఆ ఇల్లంతా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గ్రామంలోని మహిళలకు అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను మరియు సమాజంలో మహిళల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మహిళలకు కనీస చదవడం, రాయడం పట్ల అవగాహన ఉంటే తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడమే కాకుండా, ఆర్థికంగా కూడా ఎవరిపై ఆధారపడకుండా ఉండవచ్చని వివరించారు. అక్షరాస్యత ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, వారిని చదువు దిశగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర సమయాల్లో పోలీసుల సహాయం ఎలా పొందాలో వివరించారు. చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల నేరాలను అరికట్టవచ్చని మహిళలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం సర్వసభ్య సమావేశం

– శరవేగంగా శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణం పనులు



**గజ్వేల్ మార్చి 29 (ప్రజా జ్యోతి):** శరవేగంగా శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణం పనులు పూర్తి కావాలని,వాసవి మాత కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి అన్నారు. దాదాపు 10 కోట్ల రూపాయల తో ఆలయ నిర్మాణం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆర్యవైశ్య భవన్ వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ పనులను పరిశీలించిన అనంతరం వైశ్య భవన్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ, ఆర్యవైశ్య కుల దైవం జగన్మాత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, గత ప్రభుత్వం కేటాయించిన వైశ్య భవన్ స్థలంలో ఆర్యవైశ్యుల దాతల సహకారంతో, దాదాపు పది కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని త్వరలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చేవారు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,2వ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్,ఏ ఏం సి డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ది బిక్షపతి, సూర.ఆంజనేయులు, అత్తెల్లి శ్రీనివాస్, కైలాస ప్రభాకర్,మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్,ఎర్రం శ్రీనివాస్,తోట బిక్షపతి,ములుగు రంగయ్య, గుడాల రాధాకృష్ణ, ఉప్పల కృష్ణమూర్తి, అత్తెల్లి నాగేంద్రం, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళా మణులు, చిన్నారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

– ఆర్థిక సాయం అందజేత



**మిరుదొడ్డి, మార్చి 29, (ప్రజా జ్యోతి ) :** మిరుదొడ్డి గ్రామంలోని 1వ వార్డుకు చెందిన కమ్మరి చంద్రయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఆదివారం 1వ వార్డు సభ్యురాలు చింతమడక లావణ్య యాదగిరి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కష్టకాలంలో కుటుంబానికి తోడుగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తన వంతు సాయంగా రూ.3,000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే మిరుదొడ్డి గ్రామపంచాయతీ తరఫున చంద్రయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వామి, నాంపల్లి నరసింహులు, ప్రశాంత్, చంద్రకుమార్, రాము, ప్రశాంతు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన

# ఎల్లమ్మ దేవి మహోత్సవం

– నేడు యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట





**దౌల్తాబాద్, మార్చ్ 29, ( ప్రజా జ్యోతి):** గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఎల్లమ్మ దేవి మహోత్సవం ప్రారంభించారు. ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ ఎల్లమ్మ దేవి మహోత్సవంలో భాగంగా మొదటి రోజు ఉదయం గోమాత పూజ, గణపతి పూజతో, అఖండ దీపారాధనతో బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ప్రారంభించారు. 11 గంటలకు ప్రతి ఇంటి నుండి జల కడవలతో శ్రీ ఎల్లమ్మ దేవి జలాధివాసాన్ని ప్రారంభించారు. సాయంత్రం నాలుగు గంటల నుండి అగ్ని ప్రతిష్ట గణపతి ,లక్ష్మి, దుర్గా ,చండీ హోమం ప్రారంభించి తీర్థప్రసాదాలను స్వీకరించామన్నారు. సాయంత్రం డప్పు చప్పుల బైండ్ల పంబాల ఆటలతో పోచమ్మ తల్లికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు. నేడు ఉదయం ఎనిమిది గంటలకు మంట పారాదనం తోపాటు శ్రీ ఎల్లమ్మ దేవి ధన్యాధివాసం, శయ్యదివాసం, పుష్పాదివాసం, ఫలాదివాసం నిర్వహిస్తామన్నారు. ఉదయం 11:16 నిమిషాలకు యంత్ర ప్రతిష్టతో పాటు శ్రీ ఎల్లమ్మ దేవి ప్రాణ ప్రతిష్ట శక్తి న్యాసం చిత్రనేత్రం దర్శనం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు కాంటమ రాజును వనము నుండి ఎదుర్కోవడం పుట్ట బంగారం తేవడం గంగా పోవడం జరుగుతుందని తెలియజేశారు. మధ్యాహ్నం ఒంటిగంటకు శ్రీ ఎల్లమ్మ దేవి ఆలయం వద్ద వచ్చే భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని గౌడ సంఘ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ కన్నుల పండగగా వీక్షించి శ్రీ ఎల్లమ్మ దేవి ఆశీస్సులు పొందాలని గౌడ సంఘ సభ్యులు తెలియజేశారు.

## క్యాన్సర్ వ్యాధిని నివారించడం మనచేతుల్లోనే

- గుర్తించడంలో నిర్లక్ష్యం చేయొద్దు
- తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య
- కిమ్స్ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ మధు దేవర శెట్టి
- తాండూరు వైద్య శిభిరానికి మంచి స్పందన
- 350 మందికి పైగా వైద్య పరీక్షలు







**తాండూరు మార్చ్ 29 ప్రజా జ్యోతి :** ప్రస్తుతం ఎంతో మంది ప్రజలు క్యాన్సర్ వ్యాధి భయంలో వణికి పోతున్నారని సికింద్రాబాద్‌కు చెందిన క్యాన్సర్ వ్యాధి నిపుణుల బృందం రోగులకు పలు సూచనలు చేసింది. ఆదివారం రోజు తాండూరు పట్టణంలోని సాయి తరుణ్ ఆసుపత్రి నిర్వాహకుడు డాక్టర్ జయప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ చికిత్స శిబిరాన్ని తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రి క్యాన్సర్ వైద్యుడు డాక్టర్ మధు దేవర శెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలోని అనేక మంది ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత క్యాన్సర్ శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. ఇట్టి క్యాన్సర్ వైద్య శిబిరానికి ఎంతో అనుభవం కలిగిన క్యాన్సర్ వైద్య నిపుణుల బృందం సుమారు 14 మంది వైద్యులు సేవలు అందించారని చెప్పారు. ఈ శిబిరానికి తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 350 మందికి పైగా ప్రజలు ఉచిత వైద్య శిబిరంలో క్యాన్సర్ వ్యాధి పట్ల ఉన్న భయాన్ని వీడే విధంగా వైద్య బృందం సూచనలు ఇచ్చిందని చెప్పారు. ఇట్టి శిబిరములో పరీక్షలు 150 మందికి పైగా రక్తపరీక్షలు, 63 మంది అల్ట్రా సౌండ్ స్కానింగ్, 12 మందికి మోమోగ్రాఫీ, 8 మందికి ఎండోస్కోపింగ్, 69 మందికి ఎక్స్‌రే, 63 మందికి క్యాన్సర్ పరీక్షలు, 53 మందికి పాప్ స్మియర్ పరీక్షలు, ఉచితంగా చేయించడం జరిగిందని అక్కడి వైద్య బృందం చెప్పారు. ఆధునిక జీవన శైలిలో భాగంగా రోజు తీసుకునే ఆహారపు అలవాట్లతో కూడ క్యాన్సర్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని చెప్పారు. అంతే కాకుండా దురాలవాట్లను మానుకుంటే ఎలాంటి వ్యాధినైనా నయం చేసుకోవడం మన చేతుల్లోనే ఉందన్నారు. ముందస్తు పరీక్షలు చేయించుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాధి ప్రారంభ దశలోనే నయం చేయవచ్చని సూచించారు. ప్రస్తుత కాలంలో క్యాన్సర్ వ్యాధి అంటే భయపడాల్సిన అవసరం లేదని అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులో ఉందని చెప్పారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు. ఐఎంఏ, కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రి వైద్యా బృందం, తాండూరు ఐఎంఏ ప్రతినిధులు, స్థానిక వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నటించేవారిని కాదు నిజాయితీగా నిలిచేవారినే గుర్తించే సమాజం కావాలి

- బయటి ముసుగుల కంటే అంతరంగ స్వచ్ఛతే మనిషి అసలు విలువను నిర్ణయిస్తుంది



**నాగారం, మార్చి 29, ప్రజాజ్యోతి :** మన సమాజంలో మనిషి నిజ స్వభావం కంటే అతను బయటకు ఎలా కనిపిస్తున్నాడన్నదానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. సోషల్ మీడియా కాలంలో ఇది మరింత తీవ్రమైంది. మనం ఎవరో చూపించడానికి కంటే, ఎవరో అనిపించడానికి ఎక్కువ శ్రమిస్తున్నాం. కానీ ఈ ముసుగులు శాశ్వతం కావు. మన నిజ స్వరూపం ఎప్పటికైనా బయటపడుతుంది. అందుకే నటించేవారు ఉన్నంతకాలం నిజాయితీగా బతికేవారు ఒంటరిగా ఉంటారు అనే భావం ఎంతో లోతైన సత్యాన్ని ప్రతిబింబిస్తుంది నేటి ప్రపంచంలో చాలా మంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం నటనను ఆయుధంగా మార్చుకుంటున్నారు. స్నేహం పేరుతో దగ్గరవుతూ అవసరం పూర్తయిన తర్వాత దూరమవుతున్నారు. ఇది కేవలం వ్యక్తిగత సంబంధాలకే కాదు, సమాజపు నైతిక విలువలపై కూడా తీవ్రమైన ప్రభావం చూపుతోంది. నిజాయితీ, నమ్మకం, నిబద్ధత వంటి విలువలు క్రమంగా తగ్గిపోతు న్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే భవిష్యత్ తరాలకు మానవ సంబంధాలపై నమ్మ కం తగ్గిపోతుంది. అయితే నిజాయితీగా ఉండటం సులభం కాదు. నిజాయితీకి కొన్నిసార్లు నష్టం కూడా ఎదురవుతుంది. కానీ అది తాత్కాలికం మాత్రమే. నిజాయితీగా బతికేవారికి అంతరంగ శాంతి ఉంటుంది వారు నిద్రపోయే ముందు తమ మనస్సాక్షికి సమాధానం చెప్పగలరు ఇది నటనతో పొందలేని గొప్ప సంపద మనిషి జీవితంలో నిజమైన విజయమంటే అదే సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి వ్యక్తి తనలోని నైతిక విలువలను కాపాడుకోవాలి పిల్లలకు చిన్నప్పటి నుంచే నిజాయితీ, బాధ్యత, నిబద్ధత వంటి విలువలను నేర్పాలి.

తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, నాయకులు అందరూ తమ ప్రవర్తన ద్వారా ఆదర్శంగా నిలవాలి మాటల కన్నా మన పనులు గొప్ప సందేశాన్ని ఇస్తాయి. సామాజికంగా మనం చేయా ల్సింది ఒకటే నటించే వారిని ప్రోత్సహించడం కాదు నిజాయితీగా జీవించే వారిని గుర్తించి గౌరవించడం అప్పుడు మాత్రమే మంచి విలువలు పెరుగుతాయి నిజాయితీగా ఉన్నవారు ఒంటరిగా అనిపించకుండా సమాజం వారిని ఆదరించాలి ఇది ప్రతి బాధ్యతగల పౌరుడి కర్తవ్యం మన జీవితంలో నటనకు తాత్కాలిక ప్రాధాన్యం ఉండొచ్చు కానీ నిజాయితీకి శాశ్వత గౌరవం ఉంటుంది మనం ఎవరమో అదే రూపంలో ఉండగలిగితేనే మనిషిగా మన విలువ పెరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ తమలోని నిజాయితీని కాపాడుకుంటూ, సమాజంలో నైతిక విలువలను నిలబెట్టే దిశగా అడుగులు వేయాలిఇదే సుస్థిరమైన, సన్మార్గమైన సమాజ నిర్మాణానికి మార్గం.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం 44 వసంతాలు పూర్తి : కట్టా వెంకటేష్ గౌడ్





**శేరిలింగంపల్లి, మార్చ్ 29 (ప్రజాజ్యోతి) :** తెలుగు దేశం పార్టీ 44లు వసంతాలు పూర్తి చేసుకొని 45వ వసంతంలో అడుగు పెడుతున్న సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈకార్యక్రమంలో సీనాయర్ నాయకులు గౌతమ్, శ్రవణ్ కుమార్, నాని, రాజు, కిరణ్, మధు మోహన్, రాజేష్ మరియు నాయకులు అభిమానులు పాల్గొనడం జరిగినది తదనంతరం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్టా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... 1982లొ ఎన్టీఆర్ పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు కూడు గూడు నీడ అనే సిద్ధాంతాలతో అనేకమైన సంస్కరణలు తీసుకొచ్చి పటేల్ పట్వారి వ్యవస్థను నిర్మూలించి ఎనలేని సేవలు చేసిన ఏకైక నాయకుడు నందమూరి తారక రామారావు స్మరించుకుందాం ఎన్టీఆర్ ఆశయాల అనుగుణంగా చంద్రబాబు నాయుడు అనేకమైన సంక్షేమ కార్యక్రమాలతో పాటు తెలంగాణ లో శేర్లింగంపల్లి నియోజకవర్గం సైబర్ సామ్రాజ్యాన్ని నిర్మించింది సంపద కల్పవృక్షాన్ని తెలంగాణలో నెలకొల్పడం ఆనందదాయకం తెలుగుదేశం పార్టీ చేసిన కార్యక్రమాలు ఎనలేనివని కొనియాడారు.

# రోడ్డు తవ్వి వదిలేసిన కాంట్రాక్టర్





- దుమ్ముతో ఊపిరాడని గ్రామం
- కెరెల్లిలో మెరుపు ధర్నా

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో రహదారి పనుల నిర్లక్ష్యంపై గ్రామస్థులు ఆగ్రహంతో మెరుపు ధర్నాకు దిగారు. తాండూరు–హైదరాబాద్ రోడ్డుపై సుమారు గంటసేపు వాహనాలను నిలిపివేయడంతో ప్రయాణికులు, ముఖ్యంగా వృద్ధులు, ఆసుపత్రికి వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల క్రితం సీసీ రోడ్డు నిర్మాణం పేరుతో తవ్విన రహదారి ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో గ్రామం మొత్తం దుమ్ముతో కప్పుకుపోయింది. రోజూ భారీ వాహనాల రాకపోకల వల్ల ఎగిసిపడుతున్న దుమ్ము ఇళ్లలోకి, పాఠశాలలలోకి చేరి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది. ముఖ్యంగా చిన్నారులు శ్వాసకోశ సమస్యలు, అలర్జీలు, జలుబు వంటి అనారోగ్యాలతో బాధపడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము ప్రభావంతో పంటల పెరుగుదల కూడా దెబ్బతిని రైతులు నష్టపోతున్నారు. పలుమార్లు సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో గ్రామస్థులు రోడ్డెక్కాల్సి వచ్చిందని తెలిపారు. సమాచారం అందుకున్న ధారూర్ ఎస్ఐ రాఘవేందర్ ఘటనాస్థలానికి చేరుకుని గ్రామస్తులతో చర్చించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ధర్నాను విరమించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారి పనులను పూర్తి చేసి, గ్రామాన్ని దుమ్ము సమస్య నుంచి విముక్తి కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పాలిష్ యూనిట్లు రైస్ మిల్లుల ప్రాంతాల్లో అభివృద్ధి





- పది లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పనులు
- 60 ఓట్లు ఉన్నాయి అందుకే అభివృద్ధి చేస్తున్నాం!
- కాంగ్రెస్ నాయకుడి మాటల మంత్రం!

**తాండూరు మార్చ్ 28 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం గౌతాపూర్ గ్రామ శివారులోని పాలిష్ యూనిట్లు, రైస్ మిల్లు మధ్యన గ్రామ ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేని ప్రాంతంలో రూ 10లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. గౌతాపూర్ గ్రామంలోని ఎస్సీ, వార్డుతో పాటు ఇతర వార్డులలో అధ్వానంగా రోడ్లు ఉన్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా ప్రజాధనం వృధా చేసే పనిలో ఉన్నట్లు కనిపిస్తుంది. ఇదేమిటని అడిగితె ఇక్కడ 60 ఓట్లు ఉన్నాయి అందుకే ఇక్కడ పది లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నామని కాంగ్రెస్ నాయకుడు చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగించింది. సంబందిత అధికారుల పర్యవేక్షణ కూడ లేకుండానే ఇష్టానుసారంగా సిసి రోడ్డు పనులు నాసిరకంగా చేస్తున్నారు. ఇట్టి విషయంపై సంబందించిన అధికారులను వివరణ కోరగా రాజకీయ నాయకుల ఒత్తిడితో మేము కూడ ఏమి అనలేకపోతున్నామని పంచాయతీరాజ్ శాఖ ఏఈ నందిని రెడ్డి చెప్పారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఏమాత్రం జనావాసాలు లేని పాలిష్ యూనిట్ల వద్ద సిసి రోడ్డు పనులు చేయడంతో పలువురు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన అభివృద్ధి పనులలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణం ఎక్కడ చేపట్టిన పట్టించుకోరా అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

# "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం

వాహనదారుల భద్రతే ప్రధాన లక్ష్యం : జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, IPS.







**మోమిన్ పేట్. మార్చి 29 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర గౌరవ డీజీపీ గారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "అరైవ్ అలైవ్" (Arrive Alive) కార్యక్రమంలో భాగంగా, వికారాబాద్ జిల్లా మోమిన్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏజేఆర్ గార్డెన్స్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, IPS గారు శిబిరాన్ని ప్రారంభించి, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా వాహనం నడిపే సమయంలో స్పష్టమైన కంటి చూపు ఉండటం అత్యంత అవసరమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. డీజీపీ గారి మార్గదర్శకత్వంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం మూడవ విడతలో భాగంగా జిల్లావ్యాప్తంగా పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు వాహనదారులకు కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపాలు ఉన్నవారిని గుర్తించారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.వెంకట్, ధరూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘు రాములు,ఎంవిఐ శ్రీ లక్ష్మి, మోమిన్ పేట్ సర్పంచ్ సంధ్య, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు వాహనదారులు, స్థానిక ప్రజలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలుగు యూనివర్సిటీ విద్యార్థుల నృత్య కళ ప్రదర్శన

- ప్రేమాక్షరి పుస్తకావిష్కరణలో అద్భుత ప్రదర్శన
- బోనాల ప్రదర్శనకు ప్రముఖుల ప్రశంసలు
- నా జీవితంలో శ్రద్ధగా చూసిన ప్రదర్శన : వీసీ నిత్యానందరావు
- కళ కూడా కమ్యూనికేషనే : సీనియర్ సంపాదకులు కె.శ్రీనివాస్
- దుమ్ములేపిన లంబాడీ డ్యాన్స్





**కూకట్ పల్లి, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** పోతరాజు విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డప్పుల మోతలు, గజ్జెల గలగలలు కలిసి బోనాల సంబురం అంబరాన్ని తాకింది. తెలుగు యూనివర్సిటీ ఎన్టీఆర్ ఆడిటోరియం దద్దరిల్లింది. సాంబ్రాణీ పొగ, కల్లు సాకలతో బోనాల ఊరి జాతరను సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలోని లలిత కళా పీఠం ఫోక్ ఆర్ట్స్ విద్యార్థులు ఎన్టీఆర్ ఆడిటోరియంలో శనివారం రోజు జరిగిన ప్రేమాక్షరి పుస్తకావిష్కరణ వేదిక మీదకు తీసుకొచ్చి భళా అనిపించేలా ప్రదర్శించారు. లక్ష్మమ్మ, పోచమ్మకు బోనం చేయంగా అంటూ.. విద్యార్థి దశలోనే ఆ కళాకారులు ఇచ్చిన ప్రదర్శన ఆడిటోరియంలో పూనకాలు తెప్పించింది. శివసత్తులు శివాలెత్తించారు. రావే రావే పెద్దమ్మా.. నిన్ను రాజులు కొలిచిన జేజమ్మ.. మహిమలు గల రుద్రమ్మ.. మమ్ము చల్లగా చూడే ఎల్లమ్మ అంటూ వేదిక దద్దరిల్లేలా ఆడిపాడారు. కత్తులు బల్లెము చేతబట్టి దుష్టుల తలలు మాలగట్టి.. అంటూ హోరెత్తించే డప్పుల మోతకు ఆడిటోరియం ప్రాంగణాన్ని మారుమోగించారు. పూనకాలతో ఊగే అమ్మవారిని కళ్లకు సాక్షాత్కరించారు. పీఠాధిపతి డా.విజయ్‌పాల్ తీర్చిదిద్దిన విద్యార్థినీ, విద్యార్థుల ప్రదర్శన అలరించిందని ప్రముఖులెందరో ప్రశంసించారు.

**ఎంతో శ్రద్ధగా చూశా...వీసీ వెలుదండ నిత్యానందరావు :** తాను పుస్తకాలు, సాహిత్యంలో పుట్టి పెరిగానని, తన జీవితంలో అత్యంత శ్రద్ధగా చూసిన ప్రదర్శన ఇది అని జానపద విభాగం విద్యార్థుల బోనాల నృత్యాన్ని తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షులు వెలుదండ నిత్యానందరావు కొనియాడారు. నృత్యం, గానం అద్భుతంగా ఉన్నాయని విద్యార్థులను అభినందించారు. కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడే ఆయా ప్రదర్శనలు గొప్పవని చాటి చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ముందు తరం వాళ్లు గొప్పవాళ్లు అనుకుంటారని, తర్వాతి తరంలో శ్రద్ధాశక్తులు లేవని అంటారని, కానీ ఏ కాలానికి ఆ కాలం అనువైన వాతావరణం ఏర్పాటు చేస్తుందని నిత్యానందరావు అన్నారు. అందుకు నేటి ఈ విద్యార్థుల ప్రదర్శనే నిదర్శనం అని చెప్పారు. విద్యార్థులకు పీఠాధిపతులు చక్కని శిక్షణ ఇస్తున్నారని అభినందనలు తెలిపారు.

**కళ కూడా కమ్యూనికేషనే : సీనియర్ సంపాదకులు కె.శ్రీనివాస్ :** సమాజంలో కళ కూడా ప్రజలకు మంచి, చెడులు, సంస్కృతీసంప్రదాయాలు తెలిపే కమ్యూనికేషన్ సాధనమే అని సీనియర్ సంపాదకులు కె.శ్రీనివాస్ తెలిపారు. తెలుగు వర్సిటీ జానపద విభాగం విద్యార్థుల ప్రదర్శన ఆద్యంతం అలరించిందని అభినందించారు. కొండూరి కోటిబాబు, దాసు, నాగుల అంజిబాబు (యన్. ఆంజనేయులు) తదితరుల పర్యవేక్షణలో ప్రేమాక్షరులు రచించిన ప్రేమాక్షరి పుస్తకావిష్కరణలో చివరిగా విద్యార్థులు ప్రదర్శించిన లంబాడీ డ్యాన్స్ కూడా దుమ్ము లేపింది. ఈ ప్రదర్శనను వీక్షించిన రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, సామాజిక తదితర శాస్త్రాల పీఠం డీన్ ఆచార్య బీ.హెచ్. పద్మప్రియ, ఇతర విభాగాధిపతులు, జర్నలిజం అధ్యాపకులు డా. షేక్ హసీనా, డా. షేక్ షమీర్, డా. వెంకటేశ్వర్లు, గోపాల్ తదితరులు ప్రశంసించారు.



## జమాత్-ఏ-ఇస్లామి ఆధ్వర్యంలో ఈద్ మిలాప్

**పరిగి, మార్చి 29 (ప్రజాజ్యోతి) :** జమాత్-ఏ-ఇస్లామి పరిగి ఆధ్వర్యంలో ఈద్ మిలాద్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ కు చెందిన కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ముఖ్యంగా సిపిఎం పార్టీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎంతో శ్రద్ధగా, విజయవంతంగా నిర్వహించబడింది. ముఖ్యంగా ఆహ్వానిత ముఖ్య వక్త జనాబ్ మహ్మద్ అబ్దుల్ రషీద్ (పండితుడు, కవి) ఈద్ మిలాద్ యొక్క అసలు ఉద్దేశ్యాన్ని చాలా అందంగా వివరించారు. ఆయన ప్రసంగాన్ని హాజరైన వారంతా ఎంతో అభినందించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్లు, మీర్ తాహేర్ అలీ, రవికుమార్, సిపిఎం నాయకులు యం. వెంకటయ్య, వివిధ పార్టీ నాయకులు షబ్బీర్ అహ్మద్, నయీం ఉపాధ్యాయులు మంచన్ పల్లి శ్రీనివాస్, హబీబ్ అలాగే పట్టణానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## మిట్టబాస్పల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

- గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా
- సర్పంచ్ సునందమ్మ



**తాండూరు మార్చ్ 29 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం మిట్టబాస్పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సునందమ్మ, ఉప సర్పంచ్ బసంత్ కుమార్, ఆత్మ జిల్లా డైరెక్టర్ జగదీశ్, మాజీ సర్పంచ్లు,సమక్షంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మ జిల్లా డైరెక్టర్ జగదీష్ మాట్లాడుతూ. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అని విధాల అభివృద్ధి చేసేందుకు సర్పంచ్ సునందమ్మ ముందుకు రావడం సంతోషకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో. వార్డు సభ్యులు పరానబేగం, మోహన్ రాజు గౌడ్, జగ్గమ్మ, మమత, మహేందర్,గ్రామ మాజీ సర్పంచ్‌లు, నరేందర్ రెడ్డి, ఇస్మాయిల్ గ్రామ పెద్దలు వెంకటప్ప, కూర శంకర్, తదితరులు ఉన్నారు.


## చర్లపల్లిలో ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం..



**చర్లపల్లి, మార్చి 29 (ప్రజాజ్యోతి) :** తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడాలనే లక్ష్యంతో నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని చర్లపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి చౌరస్తాలో టీడీపీ ఫౌండర్ సభ్యులు, కంటెస్టెంట్ కార్పొరేటర్ రుద్రగోని రాంచందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంచందర్ గౌడ్ మాట్లాడుతూ, తెలుగువారి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడాన్ని సహించలేకనే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను కాపాడుతూ ప్రజాసేవలో ముందుండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కీసర ప్రేమ్ కుమార్ గౌడ్, రాగీరి నాదం గౌడ్, క్యాత కృష్ణారావు, బింగి బిక్షపతి గౌడ్, సత్యం యాదవ్, సురేష్ గుప్తా, ఉద్దిష్ట, గడ్డం కృష్ణ, ఆటో గిరి, బాలకృష్ణ గౌడ్, పరమేశ్ గౌడ్, జ్ఞానేశ్వర్, రాంబాబు, బార్కీ, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మర్రి నిరంజన్ రెడ్డి
- నిరంజన్ రెడ్డి, శ్యామ్ ఆసుపత్రి సౌజన్యంతో హెల్త్ క్యాంప్



**యాచారం, మార్చి 29 (ప్రజాజ్యోతి):** వయసు పైబడుతున్న ప్రతి ఒక్కరూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి పూర్తి వైద్య పరీక్షలు చేయించుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మన్ మరి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదిబట్ల డివిజన్‌లో మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో, శ్యామ్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. దాదాపు 200 మందికి ఉచిత వైద్య వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడంతో పాటు నిపుణులైన వైద్య బృందం సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడారు. బీపీ షుగర్ ఇతర సాధారణ జబ్బుల సమస్యలతో బాధపడేవారు నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. నిత్యం వ్యాయామం చేయడం వల్ల మెరుగైన ఆరోగ్యం ఉంటుందని క్రమం తప్పకుండా వ్యాయామం అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. శిబిరంలో మర్రి నిరంజన్ రెడ్డి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య బృందం, మాజీ జెడ్పిటిసి భూపతిగల్లా మహిపాల్, మాజీ వైస్ చైర్మన్ కోరే కళమ్మ జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కనీస విద్యను నేర్పించటమే అమ్మకు అక్షరమాల లక్ష్యం రాష్ట్ర వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ భాస్కర్



**నేలకొండపల్లి, మార్చి 29 ప్రజా జ్యోతి :** చదువు మధ్యలో మానేసిన వారికి కనీస విద్య ను నేర్పించటమే అమ్మకు అక్షరమాల లక్ష్యమని రాష్ట్ర వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ భాస్కర్ పేర్కొన్నారు. మండలం లోని ఆరెగూడెం, ఆచార్లగూడెం, గువ్వలగూడెం తదితర గ్రామాలలో ఆదివారం జరిగిన ఉల్లాస్ 2026 అభ్యాసకుల పరీక్ష సెంటర్ల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఖమ్మం జిల్లాలో 20 మండలాలలో 29, 922 మంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 మండలాలలో 19,194 మంది అభ్యాసకులు ఉన్నట్లు తెలిపారు. వీరికి నిర్వహించిన పరీక్షలు విజయవంతమైయ్యాయని పేర్కొన్నారు. 15 ఏళ్ల నుంచి 45 ఏళ్ల లోపు వారు చదువును మధ్యలో మానేసిన వారికి కనీస విద్య ను అందించాలనే 'లక్ష్యంతో ప్రభుత్వం కార్యక్రమం ను రూపొందించినట్లు తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమం ను విజయవంతం చేసేందుకు ఐకేపీ, విద్యాశాఖ అధికారులు విశేషంగా కృషి చేశారని తెలిపారు. అమ్మకు అక్షరమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కార్యచరణ నూ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓపెన్ స్కూల్ సొసైటీ కో-ఆర్డినేటర్ మంగపతి, నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, మండల ఐకేపీ కో-ఆర్డినేటర్ సురేందర్, కోలేటి సుజాత ,ఆయా పంచాయతీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరక్ష ఆరోగ్య ఆస్పటల్ వారి ఉచిత శిబిరం





**చింతకాని మర్చి 29ప్రజాజ్యోతి ప్రతినిధి:**మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని గ్రామ సర్పంచ్ తాళ్ళూరి స్వప్న ఆధ్వర్యంలో గ్రామంలోని శ్రీరక్ష ఆరోగ్య వారి బృందం ఆరోగ్య యాత్ర నిర్వహించి ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించారు.ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా పలు సూచనలు చేసారు.యువత , డ్రగ్స్ మధ్యపానం, పొగాకు, వీటికి దూరంగా ఉండాలని.ఇవి తీసుకోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఇతర అనారోగ్యమైన సమస్యలు ఉంటే తమ ఆస్పత్రికి రాగలరని తెలియజేశారు.మరియు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్, రక్త పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం శ్రీ రక్ష హాస్పిటల్ బృందం వారు అంబటి వెంకటేశ్వరరావు జగన్నాధపురం గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ పాలకవర్గానికి, గ్రామ పెద్దలకి ఘనంగా సన్మానం చేశారు. మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటివెంకటేశ్వరరావు,మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, గ్రామ సర్పంచ్. తాళ్లూరి స్వప్న,ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి, గ్రామ శాఖ అధ్యక్షులు. వార్డు సభ్యులు తోటకూరి హరీష్, కాశీమల, శ్రావణ్, చిర్ర మల్లేశ్వరి,కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి రమేష్ , తోటకూరి నరసింహారావు, సైదేశ్వర రావు,గ్రామ శాఖ అధ్యక్షుడు అరువురి వెంకటేశ్వర్లు, శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ షేక్ ఏడుకొండలు,( అడ్వకేట్) బిక్షాల తిరుమల రావు,గ్రామ ప్రజలు,శ్రీరక్ష ఆరోగ్య యాత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 29,ప్రజాజ్యోతి:** ప్రజా పాలనబి ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా టీజీఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస్ కాలనీలో గల ప్రైమరీ స్కూల్లో వీ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ పీ కోటేశ్వరరావు ప్రారంభించిన అనంతరం మాట్లాడారు, ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా ఆదేశాల మేరకు పాల్వంచలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు , ఉచిత వైద్య శిబిరానికి కుంటి నాగుల గూడెం, శ్రీనివాసనగర కాలనీలకు చెందిన సుమారు 15 మంది ప్రజలు వైద్య సహాయాన్ని పొందారన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ సుజాత, డిప్యూటీ మేయర్ లలిత కుమారి,డిసిసి అధ్యక్షులు దేవి ప్రసన్న, లు మాట్లాడుతూ ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ద్వారా అనేకమంది పేద ప్రజలు వైద్య సహాయాన్ని పొందగలిగారన్నారు, ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అడిషనల్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్.చంద్రశేఖర్ ... పలువురు పట్టణ కార్పొరేటర్లు,సర్కిల్ ఇన్స్పెక్టర్ డి కిరణ్, మై బూబ్ పీరా, ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**ఇల్లందు, మార్చి 29, ప్రజాజ్యోతి:** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఇల్లందు నియోజకవర్గ కన్వీన ముద్రగడ వంశీ ఘనంగా నిర్వహించారు. స్థానిక బుగ్గవాగు బ్రిడ్జి వద్ద ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళు లర్పించి, కేక్ కట్ చేసి కేక్, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ, సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ లు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఆనాడు పేదవాడి ఆకలి తీర్చడానికి ఎన్ టి రామారావు తీసుకున్న నిర్ణయమే రెండు రూపాయలకే కిలో బియ్యం, రూ. 50కే హార్స్ పవర్, కూడు గుడ్డ నినాదంతో, పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు చేస్తూ మహిళలకు ఆస్తిలో హక్కును కల్పిస్తూ ఇలా ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు రాజ్యాధికారం ఇచ్చి రాజకీయంగా ముందుకు నడిపించిందని, తెలుగుదేశం పార్టీ మొట్టమొదటి సారి పార్లమెంట్ లో దళితుడిని స్పీకర్ చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా రెవెన్యూ అందిస్తున్న హైదరాబాదును తీర్చిదిద్దింది తెలుగుదేశం పార్టీ అని ఇలా ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ ఫలాలను అందించిందని, తెలుగుదేశం పార్టీ ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో కీలకంగా ఉన్న ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీలో ఓనమాలు నేర్చుకొని వెళ్లిన వారేనని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎంత సమర్థవంతంగా పనిచేస్తుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీవిని ఎరగని మెజార్టీని ప్రజలు అందించారని పేర్కొన్నారు. రానున్న కాలంలో టిడిపి తెలంగాణలో బలమైన శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మనుబోతుల అఖిల్, సీనియర్ నాయకులు శ్యామ్ తీవారి, కారు నరసన్న, మైపా బాలరాజు, చెలిమల బాబు, నున్నారామకృష్ణ, కంది రవి, దగ్గుల లింగయ్య, గోగేలా రాజేష్, ముక్కు శ్రీవెద్, దేవరకొండ నవీన్, కామ ప్రణయ్, రాజ్ కుమార్, సన్నీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## చింతకానిలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు



**చింతకాని మర్చి 29ప్రజాజ్యోతి ప్రతినిధి :**ఆదివారం నాడు చింతకాని తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు పార్టీ కార్యాలయము నందు ఘనంగా జరిగినది ముందుగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు నన్నక గోపాలరావు ఎగరవేసినారు తర్వాత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది ఆ తదుపరి 44వ ఆవిర్భావ కేకుని మండల అధ్యక్షులు తేలుకుట్ల శ్రీనివాసరావు కట్ చేసి మిఠాయిలు కార్యకర్తలకు అందజేశారు తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు క్రియాశీలకంగా పనిచేస్తున్న సీనియర్ నాయకులు మల్లెల సత్యనారాయణ కూచిపూడి సుధాకర్ నున్న తాజుద్దీన్ గంట సత్యనారాయణ పెంట్యాల రామారావు నన్నక గోపాలరావు లకు మరియు ముఖ్య కార్యకర్తలు జక్కి వీరబాబు మేకల వీరబాబు పోనాటి పరిధి బాబు లను ఘనంగా సన్మానించినారు అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం పార్టీ ప్రాముఖ్యత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పార్టీ విధానాలు బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు షెడ్యూల్ కులాలకు షెడ్యూలు తెగలకు మహిళలకు తెలుగుదేశం పార్టీ అందించిన పథకాలు సేవలు గురించి మండల అధ్యక్షుడు తేలు కుంట్ల శ్రీనివాసరావు వివరించారు అనంతరం ముఖ్యమైన తీర్మానాల్ని ఆమోదించడమైనది ప్రభుత్వం మార్కెట్ షెడ్ ద్వారా రైతులు వద్ద ఉన్న మొక్కజొన్నలన్నింటిని కొనుగోలు చేయాలని ఎలాంటి షరతులు పరిమితులు లేకుండా మొక్కజొన్నలు వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడం అయినది అలాగే రెండో విడత ఇందిరమ్మ గృహాలు తెలుగుదేశం పార్టీలో ఉన్న నిరుపేదలకు అర్హత కలిగిన వారికి కేటాయించాలని తీర్మానించడం అయినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నన్నక రామారావు మైనార్టీ సెల్ పటాన్ సొంద్ ఎస్ కె జానీ మియా పొనుగోటి బాబు కూచిపూడి సతీష్ బండి ప్రసాద్ బండి వెంకటేశ్వర్లు తాళ్లూరి శేషయ్య పగిడిపల్లి పానకాలు పసుపులేటి శ్రీనివాసరావు సామినేని అప్పారావు కూచిపూడి ఉమారావు గురజాల మాధవ కిషోర్ చౌదరి చెడి లక్ష్మీప్రసాద్ పొనుగోటి మోహన్రావు తాళ్లూరు రాము కిలార్ గోపి తాళ్లూరు వెంకటేశ్వర్లు ముప్పాళ్ళ నారాయణ తదితర కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## చిన్నారి తేజశ్రీను అశిర్వదీంచిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల



**చింతకాని మర్చి 28ప్రజాజ్యోతి ప్రతినిధి :**నరసింహపురం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు జల్లి ఉపేందర్ సుమలతల కుమార్తె తేజశ్రీ ఓణీల వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ లింగాల కమల్ రాజు మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు మాజీ ఎంపీపీ కొనుగోటి రత్నాకర్ రైతు సంఘం నాయకులు గడ్డం శ్రీనివాస్ నన్నక నరసింహారావు నన్నక గోవిందరావు పటేటి గోపయ్య లోయ మల్లేష్ వైస్ సర్పచు దొడ్డ వీరబాబు జానపాటి శంకర్ పటేల్ శ్రీకాంత్ బండ్ల బబ్లీ పటేట్ యాదగిరి జానపాటి పానకాలు నన్నెక పెద్ద నరసింహారావు ఆకులు చంద్రయ్య జలగబోయిన కృష్ణ పాల్గొన్నారు

## ఏప్రిల్ 10న బహుజన గళంబి ధూమ్ దాం

- బహుజన రాజ్యాధికారమే లక్ష్యం
- బాబు జగ్జీవన్ రామ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాంబాబు



**కొత్తగూడెం కలెక్టరేట్ మార్చి 29,ప్రజా జ్యోతి:** బహుజనులకు రాజ్యాధికారం దక్కినప్పుడే నిమ్నవర్గాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ వారసుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు వానపాకుల రాంబాబు అన్నారు, ఆదివారం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ ఏప్రియల్ 10న కొమరం భీమ్ హాల్ ప్రాంగణంలో బహుజన గళం పాటల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం నగరపాలక సంస్థ మేయర్ మూడు గణేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషాలు పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ కళాకారులు పాటమ్మ రాంబాబు, చుక్కా రామ్ నర్సయ్య, తమ్మి రవి లచే ధూంధాం కార్యక్రమం ఉంటుందన్నారు. తొలుత బహుజన గళం గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు సురేందర్, వంగలపూడి శ్రీను, మహిళా నాయకురాలు పుష్ప, వెంకటయ్య, చరణ్, భరత్ చంద్ర, మణి తదితరులు పాల్గొన్నారు.

## గబ్బర్ సింగ్ సేవలు గుర్తొస్తున్న వేళ

- అల్లర్లతో ఉక్కిరిబిక్కిరవుతున్న కొత్తగూడెం పట్టణం
- పోలీస్ భయం తగ్గడంతో పెరుగుతున్న రౌడీయిజం
- చట్టాన్ని అమలు చేయడంలో పోలీస్ శాఖ వైఫల్యమా?
- రాజకీయ మత్తులో యువత చేస్తున్న అల్లర్లను కట్టడి చేసేదెవరు?
- రాజకీయ ఒత్తిడులకు లొంగని అధికారుల అవసరం
- డైనమిక్ అధికారి మళ్లీ వస్తేనే మార్పు కనిపిస్తుందంటున్న ప్రజలు




కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా

**కొత్తగూడెం, మార్చి 29 (ప్రజాజ్యోతి):** కొత్తగూడెం పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న అల్లర్లు, గుంపుల దాడులు, రౌడీయిజం నేపథ్యంలో ఒకప్పుడు కఠిన చర్యలతో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిలబెట్టిన గబ్బర్ సింగ్ గా పేరుపొందిన పోలీస్ అధికారి పేరు మళ్లీ ప్రజల్లో వినిపిస్తోంది. ఆయన విధుల్లో ఉన్న సమయంలో లక్ష్మీదేవిపల్లి మండలం సహా కొత్తగూడెం ట్రాఫిక్ వ్యవస్థను కఠినంగా అమలు చేసి రోడ్లపై క్రమశిక్షణ తీసుకువచ్చిన రోజుల్ని ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు. ప్రస్తుతం కొత్తగూడెం పట్టణ కేంద్రంగా శాంతి భద్రతలు క్షీణిస్తున్న పరిస్థితుల్లో వాటిని పునరుద్ధరించాలంటే గబ్బర్ సింగ్ మళ్లీ వస్తేనే మార్పు కనిపిస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెం పట్టణానికి ఆ పోలీస్ అధికారి అమూల్యమైన సేవలు అవసరమని స్థానికులు భావిస్తున్నారు. అల్లర్ల దారిలోకి వెళ్తున్న యువతను కాపాడేందుకు రాజకీయ ఒత్తిడులకు తలొగ్గకుండా పనిచేసే కఠిన అధికారి అవసరమని వారు కోరుతున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో కఠినంగా వ్యవహరించే అధికారుల అవసరం ఉ ందని స్థానికులు స్పష్టంగా చెబుతున్నారు.

**కఠిన చర్యలతో శాంతి నెలకొల్పిన డైనమిక్ పోలీస్ అధికారి**

ఎవరి మాట వినని సీతయ్య, గబ్బర్ సింగ్ వంటి డైనమిక్ పేర్లతో అప్పటి పోలీస్ అధికారిగా నరేష్‌ను స్థానికులు సంబోధిస్తూ, ఆయన కఠిన వైఖరిని ప్రశంసించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కఠిన చర్యలతో లక్ష్మీదేవిపల్లి మండలంలో శాంతిభద్రతలకు కట్టుదిట్టమైన రూపం ఇచ్చారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరించిన వారిపై ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గకుండా చర్యలు తీసుకున్న అధికారి గా గుర్తింపు పొందారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేసి రోడ్లపై క్రమశిక్షణను తీసుకువచ్చిన రోజులు ఇప్పటికీ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఆయనతో పని చేసే ఉద్యోగులు కూడా అంతే దమ్ముతో విధులు నిర్వహించేలా చేసి పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచిన అధికారిగా ఆయన నిలిచారు. యువత అల్లర్లు, బహిరంగ వేడుకలపై కట్టడి చేసి ఆయన పనిచేసిన ప్రాంతాలలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పారు. అలాంటి కఠిన అధికారి చేసిన సేవలను కొత్తగూడెం ప్రజలు మళ్లీ మళ్లీ గుర్తుచేసుకుంటున్నారు.

**అల్లర్లతో ఉక్కిరిబిక్కిరవుతున్న కొత్తగూడెం**

ప్రస్తుతం కొత్తగూడెంలో పెరుగుతున్న అల్లర్లు, రోడ్లపై కొట్లాటలు, పోలీస్ వ్యవస్థపై వెల్లువెత్తుతున్న విమర్శల నేపథ్యంలో... ఇప్పుడు తెలిసింది గబ్బర్ సింగ్ విలువ అంటూ స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కఠినంగా వ్యవహరించే అధికారుల కొరతతో పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గంజాయి మత్తు కారణంగా యువతలో వస్తున్న తీవ్రమైన మార్పులకు చెక్ పెట్టాలంటే ఇలాంటి పరిస్థితుల్లో డైనమిక్ పోలీస్ అధికారి నరేష్‌కు మళ్లీ కొత్తగూడెం బాధ్యతలు అప్పగించాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. పోలీస్ శాఖ అంటే భయం కోల్పోయి రోడ్లపైనే దాడులకు పాల్పడుతున్న పరిస్థితులు అరికట్టి శాంతిభద్రతలు పునరుద్ధరించాలంటే నరేష్ లాంటి కఠిన అధికారి మళ్లీ రావాల్సిందేనని స్పష్టం చేస్తున్నారు. గబ్బర్ సింగ్ మళ్లీ వస్తేనే మార్పు కనిపిస్తుంది అన్న నమ్మకం స్థానికుల్లో బలంగా వ్యక్తమవుతోంది. ఈ విషయంలో రాష్ట్ర పోలీసు శాఖ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు శాఖ సరైన నిర్ణయాలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అమ్మ పౌండేషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వంగా కలిసిన ప్రొద్దుటూరు గ్రామస్థులు



**చింతకాని మర్చి 29ప్రజాజ్యోతి ప్రతినిధి** మధిర లోని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో ఈరోజు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ మల్లు నందిని ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య, ప్రొద్దుటూరు గ్రామ ఉప సర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి, ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య,మాజీ సర్పంచ్ శ్రీ తుడుం రాజేష్ శ్రీ రెళ్ల గోపి గారు శ్రీ పెంట్యాల నరసింహారావు అలాగే ప్రొద్దుటూరు గ్రామపంచాయతీ గుమస్తాగా పనిచేస్తున్న శ్రీ రెళ్ళ గోపి గారు శ్రీ మల్లు నందినికి శుభలేఖను అందించి తన వివాహానికి రావలసిందిగా ఆహ్వానించారు

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**సత్తుపల్లి మార్చి29(ప్రజా జ్యోతి)** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా, సత్తుపల్లి పట్టణంలోని అడపా సత్యనారాయణ వీధిలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించినారు. సత్తుపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు వినుకొండ రమేష్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వీట్స్ పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోట్రూ వెంకట రామారావు ,కంచర్ల వెంకటేశ్వరరావు మల్లూరు మోహన్,రాచర్ల మోహన్ రావు రాచర్ల చంద్రశేఖర్, చల్లగుండ్ల అప్పారావు సుగ్గల నాగేశ్వరరావు,రాము,ఉండవల్లి శ్రీకాంత్,కొంగల. చెన్న కేశవ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఎస్ఎస్ సి మెమో పోయింది దొరికిన వ్యక్తులు ఇవ్వగలరు

బలవంతపు కరుణాకర్ కోమాట్లగూడెం గ్రామం



**చింతకాని మర్చి 29ప్రజాజ్యోతి ప్రతినిధి** :చింతకాని మండలం కోమాట్లగూడెం గ్రామానికి చెందిన వ్యక్తిని నా పేరు బలవంతపు కరుణాకర్ నా పదవ తరగతి లాంగ్ మెమో పోయినది దొరికినవాళు ్ళ ఇవ్వగలరు. బలవంతపు కరుణాకర్ నైనా నేను కోమాట్లగూడెం గ్రామం నుంచి 25:02:2026తేది నా చింతకాని ఆటోలో వస్తుండగా మార్గం మధ్యలో నేను నా పదవ తరగతి లాంగ్ మెమో ( = శీ శ్రీ శ్రీ చీ శీ: 2431115800) పోయినది అది నా భవిష్యత్ కు చెందినది కావున దొరికిన వాళ్ళు ఈ నెంబర్9959119978 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు అని కోరుతూన్నాను



## 19 కుంభకోణాలపై విచారణ జరిపించాలి

### సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ లేఖ
### పొంగులేటిని వెంటనే బర్తరఫ్ చేయాలి
### సిట్టింగ్ జడ్జితో వెంటనే విచారణ చేపట్టాలి
### డిమాండ్ చేస్తూ గన్ పార్క్ వద్ద నిరసన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ శాసనసభాపక్షం లేఖ రాసింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి కుంభకోణాలపై విచారణ జరపాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ లేఖలో డిమాండ్ చేశారు. అవినీతి, కుంభకోణాలపై సభా సంఘం లేదా సిట్టింగ్ జడ్జితో పాటు మరో 19 అంశాలపై విచారణ చేయించాలని పేర్కొన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలంటే ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రులతో సహా ఇతర ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామా చేయాలని బీఆర్ఎస్ శాసనసభాపక్షం సభ్యులు డిమాండ్ చేశారు. అవినీతి, కుంభకోణాలపై లేఖ రాస్తే విచారణ జరుపుతామని శాసనసభలో స్వయంగా సీఎం ప్రకటించారని, కాంగ్రెస్ పాలనలో జరిగిన కుంభకోణాల వివరాలు అందిస్తున్నామని ఆ లేఖతో పేర్కొన్నారు. మాటపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ కుంభకోణాలపై వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, ఇందులో ప్రమేయం ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజాధనాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ వ్యవహారంపై సభా సంఘం వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అక్రమ మైనింగ్ చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. ఆ పార్టీ నేతలు హరీశ్ రావు, కేటీఆర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. శాసనసభ సమావేశాలకు వెళ్తూ ప్లకార్డులు ప్రదర్శించి ఆందోళనకు దిగారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమాలపై ఆధారాలతో సహా బయట పెట్టామని, అవినీతి మంత్రిపై హౌస్ కమిటీ వెయ్యాలని, అవసరమైతే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన ఇతర సంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై ఎందుకు అలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పుచేయకపోతే భయమెందుకని నిలదీశారు. ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూసి, దిగి రాకపోతే గవర్నర్‌ను కలిసి చర్యలు తీసుకోవాలని అడుగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కుటుంబాన్ని ఎందుకు కాపాడాలని ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు. మెట్రో భూముల అంశంపై ప్రభుత్వ చర్యలను కేటీఆర్ తప్పుబట్టారు. కాంగ్రెస్ అడ్డగోలు పాలనపై బీజేపీ మద్దతు ఇస్తున్నట్లు ఉందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## ఏప్రిల్ 1 నుంచి పెట్రోల్ ఎగుమతులపై నిషేధం

### దేశీయ ధరలను స్థిరీకరించేందుకు రష్యా నిర్ణయం
### రష్యా నిర్ణయంతో భారీగా పెరగనున్న పెట్రోల్ ధరలు!

ఇదే విషయంపై రష్యా ఉప ప్రధాన మంత్రి అలెగ్జాండర్ నోవాక్ మాట్లాడుతూ..2026 ఏప్రిల్ 1 నుండి 2026 జూలై 31 వరకు రష్యా నుండి పెట్రోల్ ఎగుమతులపై పూర్తి నిషేధాన్ని విధించాలని ఆదేశించారు. రష్యా దేశీయ మార్కెట్లో పెట్రోల్ సరఫరా తగినంతగా ఉండేలా చూడటం, సామాన్యులకు ధరలను అదుపులో ఉంచడం ఈ వ్యూహాత్మక నిర్ణయం వెనుక ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. అంతర్జాతీయ మార్కెట్లో అస్థిరత ఉన్నప్పటికీ, రష్యా పౌరులకు అందుబాటు ధరలలో ఇంధనం లభించాలని నోవాక్ స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య కొనసాగుతున్న సంఘర్షణ అంతర్జాతీయ చమురు, పెట్రోలియం మార్కెట్లలో అనిశ్చితి నెలకొల్పిందని రష్యా భావిస్తోంది. ప్రపంచ ధరలలోని హెచ్చుతగ్గుల నుండి దేశీయ మార్కెట్‌ను కాపాడటానికి ఇంధన ధరలను స్థిరంగా ఉంచాల్సిన అవసరాన్ని అధ్యక్షుడు పుతిన్ స్పష్టం చేశారు. దీనికి తోడు.. గతేడాది ఉక్రెయిన్ దాడుల వల్ల దెబ్బతిన్న రిఫైనరీలకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉండగా, అలాగే ఇంధన నిల్వలను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నందున, ప్రభుత్వం ఇప్పుడు తన దేశీయ అవసరాలకు ప్రాధాన్యత ఇస్తోంది.



రష్యా రోజుకు సుమారు 120,000 నుండి 170,000 బ్యారెళ్ల పెట్రోల్‌ను ఎగుమతి చేస్తుంది. ఈ నిషేధం రష్యాలో తయారైన పెట్రోల్‌ను అత్యధికంగా కొనుగోలు చేసే దేశాలకు పెద్ద దెబ్బ కొడుతుంది. చైనా, టర్కీ, బ్రెజిల్‌తో పాటు పలు ఆఫ్రికా దేశాలు, సింగపూర్ వంటి దేశాలు ఇప్పుడు తమ పెట్రోల్ అవసరాలను తీర్చుకోవడానికి ప్రత్యామ్నాయ మార్కెట్లను వెతుక్కోవాల్సి ఉంటుంది. సరఫరాలో ఈ తగ్గుదల ప్రపంచ మార్కెట్లో పెట్రోల్ కొరతకు దారితీయవచ్చని, ఇది అంతర్జాతీయ ధరలను మరింత పెంచే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. భారతీయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రష్యా తీసుకున్న ఈ నిర్ణయం భారతదేశంపై కనీసం ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. దీనికి ప్రధాన కారణం.. భారతదేశం శుద్ధి చేసిన పెట్రోల్‌కు బదులుగా రష్యా నుండి ముడి చమురును కొనుగోలు చేయడమే. భారతదేశం తన ముడి చమురు అవసరాలలో సుమారు 80% దిగుమతి చేసుకుంటుంది. అందులో దాదాపు 20% సరఫరా రష్యా నుండి వస్తుంది. ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన రిఫైనరీ నెట్‌వర్క్‌లలో ఒకటి భారతదేశంలో ఉంది. ఇది రోజుకు 5.6 మిలియన్ బ్యారెళ్ల చమురును శుద్ధి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. మనం స్వయంగా ముడి చమురును కొనుగోలు చేసి.. దానిని పెట్రోల్, డీజిల్‌గా శుద్ధి చేసి, విదేశీ మార్కెట్లకు కూడా ఎగుమతి చేస్తాము.

రష్యా తన దేశీయ సరఫరాలను కాపాడుకోవడానికి కఠినమైన చర్యలు తీసుకోవడం ఇది మొదటిసారి కాదు. గతేడాది ధరలను నియంత్రించే ప్రయత్నంలో రష్యా పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై తాత్కాలిక నిషేధాన్ని విధించింది. ప్రస్తుతం రష్యా రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. ప్రభుత్వం వద్ద తగినంత నిల్వలు ఉన్నాయి. బ్రెంట్ క్రూడ్‌తో పోలిస్తే రష్యా 'యురల్స్ ఆయిల్' ప్రస్తుతం గణనీయమైన ప్రీమియంతో అమ్ముడవుతోందని మంత్రి నోవాక్ ఇంకా పేర్కొన్నారు. ఈ వాస్తవం మార్కెట్‌లో రష్యాకు ఉన్న బలమైన పట్టును స్పష్టం చేస్తుంది.

# సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా?

మొదటిపేజీ తరువాయి..

సూటిగా ప్రశ్నించారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటిని కాపాడేందుకు వంద అబద్ధాలు ఆడి సీఎం రేవంత్ రెడ్డి దొరికిపోయారని పేర్కొన్నారు. ఏ పని కోసం తానెప్పుడూ పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఫోన్ చేయలేదని స్పష్టం చేశారు. పొంగులేటి కంపెనీ అవినీతికి పాల్పడిందని అందరికీ అర్థమైందని చెప్పారు. తప్పు జరిగిందని సీఎం, మైనింగ్ శాఖ మంత్రి అసెంబ్లీలోనే ఒప్పుకున్నారని తెలిపారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై పగబట్టి సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వ అవినీతిపై ప్రశ్నిస్తున్నందుకే కక్ష గట్టారని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఎథిక్స్ కమిటీ రిఫర్ చేయాల్సి వస్తే రేవంత్‌రెడ్డిని రిఫర్ చేయాలని ఘాటుగా విమర్శించారు. మంత్రి అవినీతిపై సీఐడీ విచారణ చేయగలదా? హరీశ్‌రావు అనుమానం వ్యక్తం చేశారు. సీఎం, పొంగులేటి మధ్య లావాదేవీలు ఉంటాయని, భూముల్లో చెరిసగం పంచుకుంటారని ఆరోపణలు చేశారు. సభాసంఘం వేస్తే అన్నీ బయటకు వస్తాయని భయపడుతున్నారని, కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో చేర్చి బేరం కుదిరితే తొలగిస్తున్నారని మండిపడ్డారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై చర్యలు తీసుకోవాలని మైనింగ్ డిపార్ట్‌మెంట్ పీసీబీకి లేఖ రాస్తే ఎనిమిది నెలలుగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే పొంగులేటిని వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి మీద చర్య తీసుకోలేక కాలుష్య నియంత్రణ మండలి మౌనం వహించిందని అన్నారు. ఒక్క తప్పు




కప్పిపుచ్చడానికి వంద అబద్ధాలు చెప్పారని విమర్శించారు. నైతిక విలువల కమిటీకి సిఫారసు చేయాలంటే ముందు అనాగరిక భాషలో మాట్లాడిన రేవంత్ రెడ్డి పేరును సిఫారసు చేయాలన్నారు. అనర్హతా వేటు వేయాల్సి వస్తే మొదట రేవంత్ రెడ్డిపై వేటు వేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఎస్డీఎఫ్ కోసం దేశంలోనే మొట్టమొదట చట్టం తెచ్చిందే బీఆర్ఎస్ అని తెలిపారు. దేశంలో ఎవరూ ఆలోచించని దళితబంధు పథకం తెచ్చింది కేసీఆరేనని హరీశ్‌రావు గుర్తు చేశారు. దళితులపై రేవంత్ రెడ్డి ప్రేమ మాటల్లో బీఆర్ఎస్ ప్రేమ చేతల్లో లేదన్నారు. దళితులపై రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తూ కపట ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో ఒక్కటి కూడా అమలు చేయకుండా మోసం చేశారన్నారు. పరిశ్రమల శాఖలోనే మైనింగ్ కూడా ఉంటుందని మంత్రులకు కూడా తెలియడం లేదని ఎద్దేవా చేశారు. అవినీతి జరిగిందని సీఎం, మంత్రి అంటే డిప్యూటీ సీఎం మాత్రం వాస్తవమో కాదో అంటున్నారని అన్నారు. కేటీఆర్, హరీశ్ రావు లేఖ రాస్తే విచారణ రాసేందుకు సిద్ధమని సీఎం అన్నారని, 19 కుంభకోణాలపై విచారణ చేయాలని సీఎంకు లేఖ రాసినట్లు తెలిపారు.

## ఆదివాసీలకు శాశ్వత భూమి పట్టా

### రూ. 25లక్షల ఆరోగ్య బీమా!
### అసోం ప్రజలకు కాంగ్రెస్ '5 హామీలు'

అసోం ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆదివారం 5 హామీలు ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే మహిళా సంక్షేమం, అందరికీ ఆరోగ్య సంరక్షణ, భూ హక్కులు, జుబీన్ గార్గ్ మృతి కేసులో న్యాయం అందిస్తామని హామీ ఇచ్చింది. అసోంలోని నౌబోయిచాలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ 5 హామీలను ప్రకటించారు. మా పార్టీ మహిళలకు భేషరతుగా నగదు బదిలీ, వ్యాపారానికి ఆర్థిక సాయం చేస్తుంది. బీజేపీ సర్కార్‌లాగా మహిళలు మా పార్టీలో సభ్యులుగా ఉండాలని మేము అడగము' అని ఖర్గే అన్నారు. అసోంలోని బీజేపీ ప్రభుత్వం విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతోందని ఖర్గే విమర్శించారు. ప్రజలను దోచుకొని, దిల్లీలోని తమ నాయకుల, వారి కుటుంబాల ఖజానాను నింపడానికి అసోం బీజేపీ తన డబుల్ ఇంజిన్‌ను ఉపయోగిస్తోందని దుయ్యబట్టారు. 'అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ ఒక 'నకిలీ ముఖ్యమంత్రి'. ఎందుకంటే, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, గిరిజన నాయకుడు సర్బానంద సోనోవాల్‌తో కలిసి పోటీ చేసింది. కానీ ఎన్నికల తర్వాత హిమంత బిశ్వ శర్మ ఆ గిరిజన నేతను తొలగించి అసోం ముఖ్యమంత్రి పీఠాన్ని చేజిక్కించుకున్నారు. శర్మ ప్రభుత్వం ప్రజలను భయపెడుతూ, భయానక వాతావరణాన్ని సృష్టిస్తోంది. రాష్ట్ర ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తోంది' అని ఖర్గే ఆరోపించారు. 'హిమంత బిశ్వ శర్మ ప్రజల్లో భయాన్ని రేకెత్తిస్తున్నారు. ఆయనతో లేని వారని ఇబ్బందుల్లోకి నెడుతున్నారు. అటువంటి రాజకీయాలకు భయపడకండి' అని ఖర్గే అన్నారు. 'జుబీన్ గార్గ్ దారుణ హత్యకు గురయ్యారు. ఆయన కేసును 100 రోజుల్లో పరిష్కరిస్తాం. నేరస్థులను ఎట్టిపరిస్థితుల్లోనూ తప్పించుకోనివ్వం' అని మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. తమ ప్రభుత్వం వస్తే ప్రస్తుతం ఉన్న వార్షిక కేటాయింపుల విధానాన్ని తొలగించి, 10 లక్షల మంది ఆదివాసీలకు శాశ్వత భూపట్టాలు ఇస్తామని ఖర్గే ప్రకటించారు. దీని వల్ల ప్రజలు పరిపాలన యంత్రాంగం చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని, వారి భూహక్కులు శాశ్వతంగా భద్రంగా ఉంటాయని పేర్కొన్నారు.

# అమెరికాకు భారీ ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

అమెరికా ఆపరేషన్లకు తీవ్ర ఆటంకం కలిగించనుంది. ఈ దాడిలో కనీసం 12 మంది అమెరికా సైనికులు గాయపడగా, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ-3 సెంట్రీతో పాటు గగనతలంలో ఇంధనం నింపే ఇతర విమానాలు కూడా దెబ్బతిన్నట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదించింది. అమెరికా వద్ద ఇలాంటి విమానాలు కేవలం 16 మాత్రమే ఉండగా, అందులో ఒకదాన్ని కోల్పోవడం వైమానిక దళ సామర్థ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని రక్షణ రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ దాడుల వెనుక రష్యా హస్తం ఉందనే వాదనలు ఇప్పుడు సంచలనంగా మారాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ మీడియాతో మాట్లాడుతూ.. సౌదీలోని అమెరికా ఎయిర్ బేస్‌కు సంబంధించిన ఉపగ్రహ చిత్రాలను రష్యా ముందుగానే ఇరాన్‌కు అందజేసిందని ఆరోపించారు. రష్యా ఉపగ్రహాలు మార్చి 20 నుంచి 25వ తేదీ వరకు పలుమార్లు ఈ స్థావరానికి సంబంధించిన చిత్రాలను తీశాయని, ఆ కచ్చితమైన సమాచారంతోనే ఇరాన్ ఇంతటి భారీ దాడికి పాల్పడిందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. వలం విమానాలను నిలిపి ఉంచిన ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకుని బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించడం ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. వందల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చే ముప్పును పసిగట్టే రాడార్ వ్యవస్థ ఉన్న ఈ-3 విమానాన్ని నేరుగా లక్ష్యంగా చేసుకోవడం ఇరాన్ వ్యూహాత్మక విజయంగా రక్షణ వర్గాలు భావిస్తున్నాయి. ఫిబ్రవరి నెలాఖరున మొదలైన అమెరికా-ఇరాన్ యుద్ధంలో ఇప్పటివరకు సుమారు 300 మందికి పైగా అమెరికా సైనికులు గాయపడగా, 13 మంది ప్రాణాలు కోల్పోయారు. తాజా పరిణామాలతో పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత ఆందోళనకరంగా మారాయి. ధ్వంసమైన ఈ-3 విమానం స్థానంలో మరొక విమానాన్ని మోహరించడం అమెరికాకు ఇప్పుడు సవాలుగా మారింది. దీనికి ప్రత్యామ్నాయంగా ఈ-7 వెడ్జ్‌టెయిల్ విమానాలను తీసుకురావాలని భావిస్తున్నా, అది చాలా ఖర్చుతో కూడుకున్న పని. ఒకపక్క దాడులను తిప్పికొడుతూనే, మరోపక్క తమ మిలిటరీ స్థావరాలకు భద్రతను పెంచుకోవడం అగ్రరాజ్యానికి తలకు మించిన భారంగా మారుతోంది. ఈ దాడి గురించి అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారికంగా స్పందించనప్పటికీ, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విమాన శకలాల చిత్రాలు ఈ భారీ నష్టాన్ని స్పష్టం చేస్తున్నాయి.

మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. అమెరికా, ఇజ్రాయెల్‌లతో జరుగుతున్న యుద్ధం నాలుగో వారంలోకి ప్రవేశించింది. ఇరాన్ తన దాడుల పరిధిని పెంచింది. తాజాగా సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్ వంటి గల్ఫ్ దేశాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ డ్రోన్, బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడులతో కువైట్ విమానాశ్రయంలోని రాడార్ వ్యవస్థ దెబ్బతినగా, ఒమన్ దేశంలోని సలాలా ఓడరేవుపై జరిగిన డ్రోన్ దాడిలో ఒక కార్మికుడు గాయపడటంతో పాటు మౌలిక సదుపాయాలకు స్వల్ప నష్టం వాటిల్లింది. అమెరికా సైనిక స్థావరాలకు ఆశ్రయం ఇస్తున్నాయన్న కారణంతో ఇరాన్ పొరుగున ఉన్న అరబ్ దేశాలపై దాడులకు తెగబడుతోంది. ముఖ్యంగా ఇరాన్ తన క్షిపణి ప్రయోగాలను రోజంతా చిన్న చిన్న విడతలుగా కొనసాగిస్తూ, ఇజ్రాయెల్ పౌరులను నిరంతరం భయాందోళనకు గురిచేసే సైకలాజికల్ వార్ ను అమలు చేస్తోంది. మరోవైపు, అమెరికా చేపట్టిన ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ షెడ్యూల్ కంటే వేగంగా సాగుతోందని వైట్ హౌస్ ప్రకటించింది. ఇరాన్ క్షిపణి సామర్థ్యాన్ని, ఆయుధ తయారీ కేంద్రాలను తాము భారీగా దెబ్బతీశామని అమెరికా రక్షణ శాఖ పేర్కొంది. వ్యూహాత్మకమైన హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ చమురు సరఫరాలో ఐదో వంతు ఈ మార్గం నుంచే జరుగుతుంది. ఇరాన్ ఈ మార్గాన్ని పాక్షికంగా మూసివేయడం, తన నియంత్రణలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తుండటంతో గల్ఫ్ దేశాలు సహనం కోల్పోతున్నాయి. సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాలు ఇరాన్ దాడులకు ప్రతిఘటనగా అమెరికా-ఇజ్రాయెల్ కూటమితో కలిసి యుద్ధంలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఈ యుద్ధం మధ్యలో చిక్కుకున్న భారతీయ నౌకల రక్షణ కోసం భారత నౌకాదళం అప్రమత్తమైంది. చమురు ఉత్పత్తులతో వస్తున్న రెండు భారతీయ వాణిజ్య నౌకలు హోర్ముజ్ జలసంధిని దాటుతున్న సమయంలో, వాటికి రక్షణగా భారత యుద్ధ నౌకలు సిద్ధంగా ఉన్నాయని సమాచారం. గతంలో జరిగిన దాడుల్లో ఒక భారతీయుడు గాయపడ్డారు. ఈ ప్రాంతంలో ఉన్న తమ పౌరుల భద్రతపై భారత్ నిశితంగా గమనిస్తోంది. ఇరుపక్షాల మధ్య చర్చలు జరపాలని ప్రధాని మోదీ ఇదివరకే విజ్ఞప్తి చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధాన్ని ముగించేందుకు 15 అంశాల కాల్పుల విరమణ ప్రణాళికను ప్రతిపాదించారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో చర్చలు జరిపేందుకు అమెరికా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం ఉన్నప్పటికీ, ఇరాన్ మాత్రం తాము ఎటువంటి చర్చల్లో పాల్గొనడం లేదని స్పష్టం చేసింది. అయితే ఇరాన్ అంతర్గతంగా తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉందని, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవడంతో పాటు ప్రజల నుంచి తిరుగుబాటు వచ్చే అవకాశం ఉందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతానికి యుద్ధం ముగిసే సంకేతాలు కనిపించకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగే ప్రమాదం పొంచి ఉంది.

## పశ్చిమాసియాకు భారీగా చేరుకున్న అమెరికా సైన్యం..

మొదటిపేజీ తరువాయి..

తన సైనిక శక్తిని పెంచింది. కానీ గత 20 సంవత్సరాలలో ఇది అమెరికా అతిపెద్ద సైనిక సమీకరణగా చెప్పవచ్చు. అంటే ఇరాన్‌తో తాడోపేడో తేల్చుకునేందుకు అమెరికా సిద్ధమైనట్లు సంకేతాలు ఇచ్చింది. శాంతి చర్చలు జరుగుతాయని, దాడులకు బ్రేక్ ఇస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతూనే మరోవైపు సైన్యాన్ని అక్కడికి తరలించడం దేనికి సంకేతం. మెరైన్‌లు రాకముందే అమెరికా ఇప్పటికే ఈ ప్రాంతంలో 2 ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్‌లు, పలు వార్ షిప్స్.. వేలాది సైనికులను మోహరించింది. ఇది గత రెండు దశాబ్దాలలో అతిపెద్ద సైనిక మోహరింపు కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా సీనియర్ అధికారులు భూతలం నుంచి దాడి చేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని చెబుతున్నప్పటికీ, సైనిక సన్నాహాలు దీనిని బలపరుస్తున్నాయి. ఇరాన్‌పై జరుగుతున్న ఆపరేషన్లు త్వరలో ముగుస్తాయని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో అన్నారు. ఫ్రాన్స్‌లో +7 దేశాల విదేశాంగ మంత్రులతో సమావేశం తర్వాత, ఇది నెలల్లో కాదు, కొన్ని వారాల్లో పూర్తవుతుందని అన్నారు. భూమిపై నుంచి సైనికులను పంపకుండానే అమెరికా తన లక్ష్యాలను సాధిస్తుందని, అయితే సాధ్యమైనన్ని దారులు తెరిచే ఉంచడానికి కొన్ని సైనిక కార్యకలాపాలు చేపడుతున్నామని అన్నారు. ది వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదిక ప్రకారం, అమెరికా తమ సైన్యాన్ని ఇరాన్ సమీపంలో మోహరించవచ్చు. టార్గెట్ ప్రాంతాల్లో ఇరాన్ ప్రధాన చమురు ఎగుమతి కేంద్రమైన ఖార్గ్ ద్వీపం ఏరియా కూడా ఉంది.

మరోవైపు దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతున్న వేళ అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు జరిపించేందుకు పాకిస్థాన్ యత్నిస్తోంది. ఇస్లామాబాద్‌లో సౌదీ అరేబియా, ఈజిప్ట్, తుర్కియే విదేశాంగ మంత్రులతో సమావేశం అనంతరం పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దర్ కీలక వివరాలు వెల్లడించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు చర్చల కోసం మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్‌పై అమెరికా, ఇరాన్ విశ్వాసం వ్యక్తం చేశాయని ఆయన పేర్కొన్నారు. చర్చలకు సంకేతంగా ఇరాన్ ఇప్పటికే ఒక కీలక నిర్ణయం తీసుకుందని ఇషాక్ దార్ తెలిపారు. ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి గుండా పాకిస్థాన్ జెండా కలిగిన మరో 20 నౌకల ప్రయాణానికి ఇరాన్ అనుమతినిచ్చిందని చెప్పారు. చర్చల కోసం చేస్తున్న తమ చొరవకు సౌదీ అరేబియా, తుర్కియే, ఈజిప్ట్ దేశాలతో పాటు చైనా కూడా పూర్తి మద్దతు ప్రకటించిందన్నారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేందుకు పాకిస్థాన్, తుర్కియే, ఈజిప్ట్ దేశాలు గత కొంతకాలంగా ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే మార్చి 19న రియాద్‌లో మొదటి సమావేశం జరగ్గా, ఇప్పుడు ఇస్లామాబాద్‌లో రెండో దఫా చర్చలు జరిగాయి. వచ్చే వారంలో అమెరికా-ఇరాన్ ప్రతినిధుల మధ్య ప్రత్యక్ష చర్చలు జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## అట్టుడుకుతున్న అగ్రరాజ్యం..!!

మొదటిపేజీ తరువాయి..

వలసదారులపై అణిచివేత పేరుతో ఫెడరల్ ఏజెంట్లు జరిపిన ఈ దాడులు, సామాన్య ప్రజల్లో భయాందోళనలను పెంచాయి. ముఖ్యంగా ముసుగులు ధరించిన ఏజెంట్లు వీధుల్లో తిరుగుతూ




ప్రజలను వేధించడం అమెరికన్లకు తమ ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని పోగొట్టింది. నిరసనకారుల ఆగ్రహానికి మరో ప్రధాన కారణం.. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో అమెరికా ప్రత్యక్షంగా పాల్గొనడం. గత నెల రోజులుగా సాగుతున్న ఈ యుద్ధం వల్ల ఇప్పటివరకు 1,500 మంది ఇరాన్ పౌరులు, 13 మంది అమెరికన్ సైనికులు మరణించారు. ఈ యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా ఇంధన సరఫరా దెబ్బతిని, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకాయి. నిత్యావసరాల ధరలు పెరగడం, ఆర్థిక వ్యవస్థ అస్థిరతకు గురవ్వడం సామాన్య కుటుంబాలను రోడ్లపైకి వచ్చేలా చేసింది. మరోవైపు వలస విధానాలపై డెమొక్రాట్లు, రిపబ్లికన్ల మధ్య నెలకొన్న ప్రతిష్టంభన కారణంగా ఫిబ్రవరి 14 నుండి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ మూతపడింది. దీనివల్ల విమానాశ్రయాల్లో భద్రతా సిబ్బంది కొరత ఏర్పడి, ప్రయాణికులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. ప్రభుత్వం తన బాధ్యతలను విస్మరించి, రాజకీయ ప్రయోజనాల కోసం దేశాన్ని ఇబ్బందుల్లోకి నెడుతోందని ప్రజలు మండిపడుతున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967